18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 09 ఫిబ్రవరి 2025 | పేజీలు 13

వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలు

## ప్రజా దర్బార్‌లో వెలుగులోకి

**ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తాం**

8 నెలల పాలనలోనే రూ.6 లక్షలకు పైగా పెట్టుబడులు వచ్చాయి

**సీఎం చంద్రబాబుపై ప్రజలకు నమ్మకం ఉంది..అందుకే ప్రతి హామీ అమలు**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే కందికుంట**

**ప్రజల నుండి విశేష స్పందన**



**కదిరి, మేజర్‌న్యూస్ :** గత వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలు, భూముల ఆక్రమణలు, అవినీతిని ప్రజలు నేడు ఫిర్యాదుల రూపంలో తమకు ఫిర్యాదులు చేస్తున్నారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం నందు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. నియోజకవర్గంలోని కదిరి పట్టణంతో పాటు మండలాలు, గ్రామాల ప్రజలు తమ సమస్యలపై

మిగతా 3లో




## మంత్రి ఇలాఖాలో సెలైన్ బాటిల్ కరువైంది..!

**నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సెలైన్ బాటిల్ కరువైంది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితికి ఉన్నతాధికారుల నిర్లక్ష్య వ్యవహారమే ప్రధాన కారణమని తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి.**

### సెలైన్ స్టాక్ లేదని తరువాత రావాలని చెప్పిన వైద్యులు

**ఇదేమి దౌర్భాగ్యం అంటూ రోగుల తీవ్ర విమర్శలు**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

వివరాలలోకి వెళితే నగర శివారులోని తాటిచెర్ల గ్రామానికి చెందిన శాంత కుమారి అనే వివాహితపై అదే గ్రామానికి చెందిన మరో మహిళ దాడికి పాల్పడింది. ఈ సంఘటన శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో చోటుచేసుకుంది. దీంతో ఆమె భర్త చంద్రమోహన్ రెడ్డి ఆమెను శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆమెను పరీక్షించిన వైద్యులు ఆమెకు సెలైన్ బాటల్ ఎక్కించాలని సూచించారు. కానీ అసలైన తిరకాసు ఇక్కడే ఉంది. ప్రస్తుతం సెలైన్ బాటలు స్టాక్ లేవని దీంతో సాయంత్రం రావాలని సదరు వైద్యులు సూచించారు. దీంతో తప్పని పరిస్థితుల్లో వారు ఇంటికి వెళ్లి తిరిగి సాయంత్రం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకున్నారు.

**ఎందుకీ నిర్లక్ష్యం**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత కలిగిన ఉన్నతాధికారులు కేవలం చుట్టపు చూపుతో ఆసుపత్రి వ్యవహారాలలో పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి సంబంధించి సంబంధిత అధికారులు కనీసం ఆసుపత్రిలో రోగులకు అందించేందుకు సరైన వసతులు ఉన్నాయా అన్ని మందులు ఉన్నాయా అనే చూసుకునే వారే కరువయ్యారని తీవ్రంగా విమర్శిస్తున్నారు. అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



### వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకి సేవ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, భక్తి శ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే నరసింహస్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. సతీ సమేత నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపి, తదుపరి ఉత్సవమూర్తులను భాజా భజంత్రీల నడుమ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు జరిపారు.

మిగతా 2లో



### ముఖ్యమంత్రిని కలిసిన వెంకటశివుడు యాదవ్..

అనంత రాజకీయాలపై చర్చ...

**క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని అధినేత పిలుపు...**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి**

రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును విజయవాడలో అనంతపురం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా

మిగతా 2లో

గొందిరెడ్డిపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో

### సమస్యలు పరిష్కరించండి..

ఎమ్మెల్యే పరిటాల సునీతకు పారిశ్రామిక వేత్తల విజ్ఞప్తి..

**ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో అరటి మొక్కల ల్యాబ్ ను పరిశీలించిన సునీత..**

**నీరు, ఐలా ఆమోదం, విద్యుత్, స్టాంప్ డ్యూటీ మినహాయింపుపై ఎమ్మెల్యేకు విజ్ఞప్తి..**

**అధికారులతో మాట్లాడి సమస్యల్ని పరిష్కరిస్తానని సునీత హామీ...**



**రామగిరి మేజర్ న్యూస్ :** రాప్తాడు మండలంలోని గొందిరెడ్డిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఏపీఐఐసీ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీతకు చిరు పారిశ్రామికవేత్తలు విజ్ఞప్తి చేశారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో ఉన్న ఎలైట్ బయోటెక్నాలజీస్ వారి అరటి మొక్కల ల్యాబ్ ను ఎమ్మెల్యే సునీత సందర్శించారు. అరటి మొక్కలను తయారుచేసే విధానాన్ని, అది రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందన్న అంశాల గురించి తెలుసుకున్నారు. ఇజ్రాయిల్ నుంచి దిగుమతి చేసుకున్న వాటితో ఇక్కడ అరటి మొక్కలు తయారు చేస్తున్నట్టు ఎలైట్ ఛైర్మన్ రాఘవేంద్ర తెలిపారు. మొత్తం 8రకాల అరటి మొక్కలను ఇక్కడ తయారు చేసి 10నెలల పాటు పెంచుతామని, ఆ తర్వాత నర్సరీలో మూడు నెలల పాటు పెంచి, ఒక సంవత్సరానికి సుమారు 30లక్షల వరకు అరటి మొక్కలను రైతులకు అందిస్తామని తెలిపారు. అరటి మొక్కలు తయారీ విధానాన్ని ఆమె ఆసక్తిగా తిలకించారు.

మిగతా 2లో



### తాడిపత్రిలో పర్యటించిన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్:** పట్టణంలోని పుట్లూరు రోడ్డు నందు శనివారం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలు ప్రతి ఒక్కరిని పలకరిస్తూ, సమస్యను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో నా సమస్య పరిష్కారానికి సంబంధించిన అధికారులతో సత్వరమే పరిష్కరించాలని కోరారు. సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజా సమస్య పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. అలాగే హోటల్, దుకాణ యజమానులతో ఇచ్చటిస్తూ వ్యాపార నిర్వహణ ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి మున్సిపల్ కౌన్సిలర్లు కూటమి నాయకులు, కార్యకర్తలు జెసి అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ ఎంబీఏ కళాశాలలో

# ప్రాంగణ నియామకాలు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం రుద్రంపేట శ్రీ బాలాజ ఎంబీఏ కళాశాలలో 11వ తేదిన మంగళవారము రోజున డి మార్ట్ అనే బహుళజాతీయ కంపెనీ హైదరాబాదు వారిచే ప్రాంగణ నియామకాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.సుబ్బారావు మాట్లాడుతూ ఈ ప్రాంగణ నియామకాలకు ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అర్హులని, ఇందులో కూడా ఫైనాన్స్, హెచ్ ఆర్, మార్కెటింగ్ తప్పకుండా కలిగి ఉండవలెనని, ఈ ప్రాంగణ నియామకాలకు విద్యార్థులు తమ బయోడేటాతో పాటు ఒక పాస్ పోర్ట్ పొటోతో ఉదయం 7గంటలకు శ్రీబాలాజీ పీజీ కాలేజ్ ఎంబీఏ కళాశాలకు హజరు కావాలని, వ్రాత పరిక్ష, మౌఖిక పరిక్ష ద్వారా ఎంపిక చేయబడతారని, ఎంపిక కాబడిన వారు హైదరాబాద్ కేంద్రంగా డీమార్ట్ లో హెచ్ఆర్ మేనేజర్గా నియమింపబడతారని, వార్షిక వేతనం 3 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. విధ్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శేషావాహనంపై రంగనాథుడు



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని తొండపాడు గ్రామంలో వేలసిన శ్రీ బొలి కొండ రంగనాథుని బ్రహ్మోత్సవాల్లో బాగంగా శనివారం మూడవ రోజు రంగనాధుడు శేషావాహనంపై దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి రంగనాథ స్వామిని ఉత్సవ విగ్రహాలను అర్చకులు రవికుమార్, చేతన్ వర్మ, లిఖిల్ వర్మ, నవీన్ కుమార్ ప్రత్యేకంగా అలంకరించారు. తెల్లవారుజామున నుండి స్వామి వేదమాత్రాలు మహామంగళహరతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ రామాంజినేయులు, మాజీ అలయ చైర్మన్ రంగస్వామి రెడ్డి యాదవ్, చిన్న రెడ్డి యాదవ్, మద్దిలేటి, ఆలయ సిబ్బంది రామకృష్ణ, బాలు పాల్గొన్నారు.

## సర్పంచ్ అంటూ..
## మండల సర్వసభ్య సమావేశంలో హాజరు



కూడేరు, మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం నందు శనివారం జరిగిన సర్వసభ్య సమావేశం లో సర్పంచ్ గా సమావేశంలో హాజరు కావడం జరిగింది. మరుట్ల సర్పంచ్ అంటూ ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి దగ్గర అంగన్వాడి పాఠశాల మరుట్ల రెండవ కాలనీ యందు అంగనవాడి పాఠశాల భవనం లేదని సిడిపిఓ శ్రీదేవిని ప్రశ్నించారు. సర్పంచ్ చెప్పండి అంటూ అధికారి ఆయనకు సమాధానం తెలియజేశారు. అంటే ఇతను మరుట్ల సర్పంచు కాదు, మరుట్ల సర్పంచ్ లావణ్య, ఆమె బదులుగా సర్పంచ్ మామ నాగరాజు ప్రతి సమావేశంలోనూ పాల్గొంటాడు. ప్రభుత్వం ప్రజాప్రతినిధులే మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొనాలని తెలియజేసిన ఇలాంటి వారు తరచూ వస్తుంటారు. అధికారులు ఇలాంటి వారు సమావేశంలో పాల్గొనకుండా ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలే పాల్గొనాలని పలువురు అధికారులు నాయకులు కోరుతున్నారు.

## చదువుతోనే ఏదైనా సాధ్యం

### లండన్ లతా బాలకృష్ణన్



కనేకల్లు, మేజర్ న్యూస్ : యుక్త వయసులో బాగా చదువుకోవడం వలన ఏదైనా సాధించవచ్చునని లండన్ సమాజ సేవకురాలు సదా ఫౌండేషన్ లతా బాలకృష్ణన్ అన్నారు. ప్రపంచాన్ని మార్చాలంటే శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటే అనే నినాదంతో వెనుకబడిన తరగతులను ప్రోత్సహిస్తూ కనేకల్ మండలం అంబాపురం గ్రామానికి చెందిన హనుమక్క, తిమ్మప్పల ద్వితీయ పుత్రిక జే అరుంధతి డిగ్రీ బీకాం కంప్యూటర్ అప్లికేషన్ విద్యార్థినిని అభినందించుటకు మరియు ఉన్నత విద్యను ప్రోత్సహించి కుటుంబ బాగోగులను అడిగి తెలుసుకోవడానికి లండన్ నుండి సమాజా సేవకురాలు సదా ఫౌండేషన్ మెంటార్ లతా బాలకృష్ణన్ వచ్చారు. ఆమెకు ఆ గ్రామ ప్రజలు సహృదయభావంతో స్వాగతించిన విద్యార్థి జే అరుంధతి కుటుంబ సభ్యులు మరియు కనేకల్ మండలం మాజీ జడ్పీటీసీ భర్త కెరటాల మల్లేష్ యర్రగుంట రంగనాథ్ స్వాగతం పలికారు.

# గొందిరెడ్డిపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో సమస్యలు పరిష్కరించండి..

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతరం ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో ఉన్న పారిశ్రామిక వేత్తలతో ఆమె సమావేశమయ్యారు. ప్రస్తుతం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉన్న పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మొత్తం 50ఎకరాల్లో ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఉండగా.. ఇందులో 26.6ఎకరాలు వినియోగంలో ఉంద న్నారు. 319 ప్లాట్లు వేశారని.. 239 ప్లాట్లు వినియోగిస్తున్నట్టు తెలిపారు. 18యూనిట్లు ఇప్పటికే నడుస్తున్నాయని.. మరికొన్ని యూనిట్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అయితే ఇక్కడ 30మంది పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు నడిపేందుకు రకరకాల సమస్యలు ఉన్నట్టు చెప్పారు. ఇందులో ప్రధానంగా నీరు, విద్యుత్ సమస్యలు ఉన్నట్టు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం పరిశ్రమలకు అవసరమైన నీరును బోర్ల ద్వారా తీసుకుంటున్నామన్నారు. అయితే భూగర్భజలాలు తగ్గిపోవడంతో నీటి సమస్య ఉత్పన్నమవుతోందన్నారు. గొందిరెడ్డిపల్లి చెరువుకు పూర్తి స్థాయిలో నీరు వస్తే.. భూగర్భజలాలు పెరగడంతో పాటు.. పైప్ లైన్ వేసుకోవచ్చన్నారు. మరోవైపు ప్రస్తుతం ఉన్న విద్యుత్ లైన్ల ద్వారా సరఫరా అయ్యే విద్యుత్ ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. తరచూ పవర్ కట్, లో ఓల్టేజి సమస్య వస్తోందన్నారు. దీని వలన పరిశ్రమలు పూర్తి స్థాయిలో నడవటం లేదన్నారు. అందుకే ఇక్కడ సబ్ స్టేషన్ నిర్మాణం చేపడితే మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) ఆమోదం గత



సంవత్సరం నుంచి పెండింగ్ లో ఉందని.. పంచాయతీ రాజ్ విభాగంలో ఈ ఫైల్ ఉందని తెలిపారు. దీనిని త్వరగా పూర్తి చేస్తే.. మాకు సొంతంగా హక్కులు వస్తాయన్నారు. గతంలో టైటిల్ డీడ్‌ల డిపాజిట్‌పై చెల్లించాల్సిన స్టాంప్ డ్యూటీ వెయ్యి రూపాయలు మాత్రమే ఉండేది. కానీ ఇప్పుడు ప్రభుత్వం నుంచి ఆదేశాలు కానీ, జీఓ లేనప్పటికీ.. రిజిస్ట్రేషన్ శాఖ అధికంగా ఫీజు వసూళ్లు చేస్తోందన్నారు. దీనిపై స్పష్టమైన ఆదేశాలు వచ్చేలా చూడాలన్నారు. మరోవైపు రామినేపల్లి గ్రామం నుంచి ఇండిస్ట్రియల్ ఎస్టేట్ వరకు 80 అడుగుల అప్రోచ్ రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న రోడ్డు చాలా చిన్నదిగా ఉండటం వలన రవాణాకు ఇబ్బంది ఏర్పడుతోందన్నారు. వీటిన్నింటిపై ఎమ్మెల్యే సునీత సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కొత్తగా మరో ఇండస్ట్రియల్ పార్కు వచ్చేలా చూస్తామన్నారు. అయితే ఇక్కడ ఏర్పాటు చేస్తున్న యూనిట్స్‌లో స్థానికులకే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు..

## వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంతను కలిసిన నూతన మండల కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షుడు అనంత వెంకట్రాంరెడ్డిని, హీరేహాళ్ మండల నూతన కన్వీనర్ అయిన గొడసలపల్లి రవీంద్రనాథ్‌రెడ్డి శనివారం అనంతపురం జిల్లాలోని తన స్వగృహంలో అనంత వెంకట్రాంరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా తన ఎంపికకు సహకరించినందుకు కృతజ్ఞతలు రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రాయదుర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు నాగలాపురం రామాంజనేయులు, (అంజిరెడ్డి) పాల్గొన్నారు.

## కమ్మూరు గ్రామానికి చెందిన మారుతి ప్రసాద్ కనపడుటలేదు



కూడేరు, మేజర్ న్యూస్ : కమ్మూరు గ్రామం కూడేరు మండలం చెందిన అంకె మారుతి ప్రసాద్ అను వ్యక్తి శుక్రవారం ఉదయం తోటకి వెళ్ళొస్తానని చెప్పి ఎంతసేపటికి రాకపోవడంతో వారి తోట కి వెళ్లి చూసి అక్కడ కనిపించకపోయేసరికి అక్కడినుంచి హుటాహుటి న వెళ్లి ఊర్లో అందరిని విచారించారు. ఎక్కడ కనిపించని పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇందుకు కారణం అన్నదమ్ముల అస్థి తగాదాలే అని ఆమె భార్య రామేశ్వరమ్మ తెలిపారు. ఎక్కడైనా ఇతను కనిపిస్తే ఫోన్ నెంబర్లు 8106368356, 9000484349 లకు తెలిపాలన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన వెంకటశివుడు యాదవ్..

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతపురం జిల్లాలోని పలు అంశాల గురించి చర్చించారు. అనంతపురం జిల్లా టిడిపి సభ్యత్వ లక్షల నమోదులో టాప్ 5లో నిలిచిందని అభినందించారు. త్వరలో వ్యవసాయం మార్కెట్ కమిటీలు, ప్రసిద్ధ దేవాలయాల కమిటీలు స్థానిక ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకొని నామినేట్ పదవులు కేటాయించే విధంగా జాబితా రూపొందించాలన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు, కార్పొరేషన్ల రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని.. క్షేత్రస్థాయిలో పార్టీ మరింత బలోపేతం అయ్యేలా కృషి చేయాలని, 2029 లో వాటిని అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా పనిచేయాలని అధినేత చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. అనంత జిల్లాలో పార్టీ నిర్వహణ, వెంకటశివుడు నాయకత్వ సామర్థ్యాన్ని చంద్రబాబు అభినందించారు. భవిష్యత్తులో మీ రాజకీయ ఎదుగుదలకు ఇస్తున్నానని.. ఎప్పుడైనా నన్ను కలవచ్చని భరోసా ఇచ్చారని జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ ఫోన్ ద్వారా పాత్రికేయులకు తెలిపారు.



## ఆటోను ఢీకొన్న కర్ణాటక బస్సు

కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల పరిధిలోని అరకురు గ్రామం వద్ద కెఎస్ ఆర్‌టిసి బస్సు ఆటో ఢీకొని ఉంది ఆటోలో ఉన్న ముగ్గురు వ్యక్తులు గాయాల పాలయ్యారు. పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆటోలో గాయపడ్డ వారు ఉరవకొండ మండలం ఆమిదాలకు చెందిన వారిని పోలీసులు తెలిపారు. ఆమిదాలకు చెందిన పద్మావతి అనారోగ్యం కారణంగా ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వెళుతున్న సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఇందులో డ్రైవర్ గోపాల్, గాయాలపాలయ్యారని పోలీసులు సమాచారం ఇచ్చారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ రహదారుల భద్రత వారోత్సవాలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీ య రహదారుల భద్రత వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు రహదారులపై వెళ్లేటప్పుడు తీసుకోవా ల్సిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకు తెలియజే శారు. అలాగే గురువారం రోజు జాతీయ రహదారుల వారోత్స వాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని, ఆ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్ బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇమామ్ సాబ్, రామ్మూర్తి, గోవింద రెడ్డి, ఉమాశంకర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి పల్లకి సేవ

▸▸ మొదటి పేజీ తరువాయి

నరసింహస్వామికి ప్రాకారోత్సవం నిర్వహించి తదనంతరం శ్రీదేవి భూదేవి సమేత స్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమంటపములో కొలువుదీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, సమస్త భక్తజనం పాల్గొన్నారు.

## 'సత్యసాయి కాలనీలో
# తీరని తాగునీటి కష్టాలు'...
## సూర్య కథనానికి స్పందించిన ఆర్డబ్ల్యూఎస్ జేఈ నాగదివ్య



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని సత్య సాయి కాలనీ నందు గత వారం రోజులుగా త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న కాలనీవాసుల సమస్యను సూర్య నేటి దిన పత్రిక' దినపత్రిక రోజు కథనాల ద్వారా ప్రచురించగా కథనానికి ఆర్డబ్ల్యూఎస్ జేఈ నాగ దివ్య ఎట్టకేలకు ఆమె స్పందించారు. సత్య సాయి కాలనీ నందు తాగునీటి మరమ్మత్తుల కోసం రూ. 2లక్షల ప్రభుత్వ నిధులతో కాలనీ నందు తాగునీటి సమస్యను త్వరితగతిన పూర్తి చేస్తామని ఆర్డబ్ల్యూఎస్ జేఈ నాగదివ్య తెలియజేశారు.

## వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలు
# ప్రజా దర్బార్‌లో వెలుగులోకి



▸▸ మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగానే కదిరి ఆర్డీఓ ఎన్‌వీఎస్ శర్మ, తహశీల్దార్ మురళిక్రిష్ణ, విద్యుత్ డీఈ మోసెస్, రెవెన్యూ, అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను నమోదు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగానే ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శనివారం ప్రజా దర్బార్ నిర్వహించాలని సూచించారని, అందులో భాగంగానే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటనకు వెళ్లి పెట్టుబడులు సాధించారని, కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలల పాలన కాలంలోనే రాష్ట్రానికి రూ. 6లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని, పరిశ్రమలు సైతం ముందుకు వస్తున్నట్లు తెలిపారు. వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి కళ్లుండి చూడలేని వ్యక్తి అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇస్తోందని, అందులో భాగంగానే విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నిధులు, పోలవరం ప్రాజెక్టు పూర్తి సహకారం, అమరావతి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్నారని, అందులో భాగంగానే రూ. 4వేలు, రూ. 6వేలు, రూ. 10వేలు ఫించన్లుమంజూరు చేయడం జరుగుతుందన్నారు. నేడు మళ్లీ కొత్త పించన్లు, ఇంటిపట్టాలు, ఇళ్ల మంజూరుకు వినతులు రావడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణంలో ఓ న్యాయవాది, వైసీపీ నాయకుడు భార్యభర్తల తగాదలో తలదూర్చి భూమిని కాజేశారని, ఇలాంటి సంఘటనలు కూడా నేడు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. అక్రమాలపై పూర్వా పరాలు, రికార్డులు పరిశీలించి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు ఆస్తులను కొల్లగొట్టడం, అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు ఉండాలని, ఆరోగ్యంగా ఉండాలని, బావి తరాల భవిష్యత్తు కోసమే అప్రువల్ అయిన ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయాలని సూచించడం జరిగిందన్నారు. తనకు ఎవరిపై ఎలాంటి కక్షలు, లాభాపేక్ష లేదన్నారు. అలాగే కదిరి× రాయచోటి రోడ్డును చెప్పిన మేరకు పూర్తి చేశామని, అలాగే నియోజకవర్గంలోని హంద్రీనీవా మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా తలుపుల, ఎన్‌పీకుంట మండలాలకు సాగు, తాగునీరు అందించడం జరుగుతోందని తెలిపారు.శనివారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 250పైగా ప్రజలకు ఎమ్మెల్యేకు ఆర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు తమ సమస్యలను తెలుపుకొనేందుకు ప్రజలు పెద్ద ఎత్తున రావడం జరిదింది. వైసీపీ పాలనలో తమకు జరిగిన నష్టం జరిగినా కూడా ఇన్నాళ్లు మిన్నకుండిపోయిన ప్రజలు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఫిర్యాదు చేయడానికి తరలిరావడం విశేషంగా మారింది. నుండి ఈ కార్యక్రమంకు విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో ఎంపీడీఓ పోలప్పతోపాటు ఆయా మండలాల అధికారులు, వీఆర్వోలు, తెదేపానాయకులు పాల్గొన్నారు.

## మరుట్లలో చీనీ తోటకు నిప్పంటించిన గుర్తు తెలియని దుండగులు



**కూడేరు, మేజర్ న్యూస్ :** కుడేరు మండలం స్థానిక మండల పరిధిలోని మరుట్ల రెండో కాలనీ గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు చిన్నకొండప్ప గారి శ్రీనివాస్ నాయుడు తోటకు శుక్రవారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో దాదాపు 400 చీనీ చెట్లు పూర్తిగా ఖాళీ దగ్ధమయ్యాయి. డ్రిప్ పరికరాలు మరియు పైప్లైన్ గేట్ వాల్స్ మొత్తం ఖాళీ బూడిద కావడంతో దాదాపుగా నాలుగు లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత రైతు తెలిపాడు. కావున ఆర్టికల్చర్ అధికారులు వెంటనే స్పందించి తగిన సహాయక చర్యలు చేపట్టాల్సిందిగా బాదిత రైతు వాపోయాడు.

## బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో గంగమ్మకు ప్రత్యేక పూజలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** శనివారం భీష్మ ఏకాదశి సందర్భంగా గుంతకల్లు బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో బెస్త కాలనిలో గంగమ్మ దేవాలయం వద్ద భీష్మ పితామహుని సేవలను స్మరించుకొని పూజా కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గంగమ్మకు ప్రత్యేక ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం అధ్యక్షులు విజయ్ సత్యం, కార్యదర్శి సిద్దు కోశాధికారి లక్ష్మీనారాయణ, ముఖ్య నాయకులు కసాపురం మనోహర్, ముత్యాలు, పెద్దబాబు, మారుతి ప్రసాద్, శ్రీరాములు బెస్త సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## కలుషిత ద్రావణాన్ని
# తాగి 30 మేకలు మృతి
### ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి - బాధితులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి తండాలో బాధితులు నాగరాజు నాయక్, చంద్ర నాయక్ తెలిపిన సమాచారం మేరకు గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో మేకలను మేపుకుంటూ జీవనం గడిపేవారుమని, ప్రతిరోజు లాగానే శనివారం ఉదయం గ్రామానికి దగ్గరలో ఉన్న పొలాలలో మేపడానికి వెళ్ళామని, గ్రామానికి దగ్గరలో ఉన్న అనిల్ నాయక్ పొలంలో మొక్కజొన్న పంటకు ఉపయోగించుకోవడం కోసం మందులు కలిపి ఉంచారని, మేకలు అక్కడకు వెళ్లి మందులు కలిపిన కలుషిత నీరును తాగి ఉన్న ఫలంగా 30మేకలు చనిపోవడం జరిగిందన్నారు. 30మేకలు చనిపోవడంతో దాదాపు మూడు లక్షల వరకు నష్టం వాటిల్లిందన్నారు. ఉన్నఫలంగా తమ జీవనాధారమైన మేకలు మృతి చెందడంతో తాము ఎలా జీవనం సాగించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున అధికారలు తమను అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న పశువైద్యాధికారులు రమేష్, సిబ్బంది విజయ్ కుమార్ గ్రామానికి వచ్చి ప్రమాదానికి గురైన కొన్ని మేకలకు చికిత్స అందించి చనిపోయిన 30 మేకలకు పంచనామా నిర్వహించడం జరిగింది.



## ఢిల్లీలో బిజెపి విజయంతో
# నాయకుల సంబరాలు

**పుట్లూరు,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఢిల్లీ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించడంతో శింగనమల నియోజకవర్గంలో బిజెపి నాయకులు సంబరాలు నిర్వహించుకున్నారు.బిజేపి అత్యధిక స్థానాలు గెలవడం, 27 ఏండ్ల అనంతరం భారతీయ జనతా పార్టీ 47 అసెంబ్లీ స్థానాలతో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుండటం సంతోషకరమని తెలియజేశారు. నరేంద్ర మోడీ నాయకత్వం వలనే ఘన విజయం సాధ్యమైందని తెలియజేశారు.బిజేపి పార్టీ ఢిల్లీలో అద్భుత విజయాన్ని సాధించడం వలన స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి, పుట్లూరు మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు, మండల ఉపాధ్యక్షుడు తిరునగరి ఆంజనేయస్వామి, గోపాల చారి,రమేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా... వ్యక్తి మృతి ..



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణ సమీపంలోని మొలకాల్మూరు రోడ్డు, చెక్ పోస్ట్ వద్ద ఆటో బోల్తా పడిన ఘటనలో పట్టణంలోని 17 వ వార్డు గుగ్గిరహట్టి కి చెందిన డ్రైవర్ ఇబ్రహీం (48)మృతి చెందాడు. పోలీసులు, బంధువులు తెలిపిన మేరకు రాయ దుర్గం పట్టణం నుండి బొరుగుల కోసం తన స్నేహితుడైన రహిమాన్ తో కలిసి మొలకాల్మూరు కు వెళ్లారు. అక్కడ బొరుగులు తీసుకుని ఆటోలో వేసుకొని రాయదుర్గం వస్తుండగా చెక్ పోస్ట్ వద్ద అదుపుతప్పి ఆటో బోల్తా పడింది .దీంతో ఆటో డ్రైవర్ ఇబ్రహీం అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. స్నేహితుడు రహిమాన్ కు తీవ్రంగా గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అర్బన్ సీఐ జయ నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా బీసీ హాస్టల్‌లో సరస్వతీ పూజ

**అగళి మేజర్ న్యూస్:** స్థానిక బీసీ బాలుర హాస్టల్లో శనివారం 10వ తరగతికి చెందిన విద్యార్థులు సరస్వతీ దేవికి పూజలు చేసి మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యేలా దీవించాలని కోరుకుంటూ ఘనంగా సరస్వతీ పూజలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఏడాది కాలంగా కష్టపడి చదువుకున్నామని పబ్లిక్ పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సరస్వతి దేవి దీవించాలని మొక్కు కున్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకోకుండా బాగా ఇష్టపడి చదువుకొని మంచిర్యాంకుతో పాస్ కావాలని సరస్వతి దేవి కృపా కటాక్షాలు అందరికీ దేవి ఆశీస్సులు ఉండేలా చూడాలని హాస్టల్ వార్డెన్ సికిందర్ భాష పూజలు చేశారు. అనంతరం సరస్వతి పూజ సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు తీపి వంటకాలు వడ్డించడంతో విద్యార్థులు సంతోషంగా భుజించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డన్ సికిందర్ భాష, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.



# దేశమంతా మోడీ వెంటే.. జనమంతా బిజెపి తోనే..

### బిజెపి గెలుపుపై తాడిపత్రి లో సంబరాలు.
### తాడిపత్రి బీజేవైఎం, బిజెపి నాయకులు

**తాడిపత్రి మేజర్ న్యూస్:** భారత దేశ రాజధాని , కేంద్రపాలిత ప్రాంతమైన ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో 26 సంవత్సరాల తర్వాత భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని వాల్మీకి సర్కిల్ నందు బిజెపి నాయకులు కార్యకర్తలు టపాకుల పేల్చి మిఠాయిలు పంచుకుని బిజెపి విజయోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఢిల్లీ రాష్ట్రాన్ని గత 26 సంవత్సరాలుగా కాంగ్రెస్ మరియు ఆమాద్మీ పార్టీలు అరాచకపాలన సాగించాలని, నరేంద్ర మోడీ సారథ్యంలోని భారతీయ జనతా ఈ ఎన్నికల్లో అరాచక పాలనను అంతమొందిస్తూ, అవినీతిమయమైన ప్రభుత్వాన్ని నడ్డి విరిచి అధికారం కోల్పోయేలాగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పని చేశారని, ఆలాగే ఢిల్లీలోని అనేక ముస్లిం ప్రాంతాల్లో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిందని, దేశ ముస్లింలు ఎప్పటికీ భారతీయ జనతా పార్టీ తోనూ నరేంద్ర మోడీ తో ఉన్నారు అనేదానికి ఇంతకంటే నిదర్శనం లేదు అని తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్కటంటే ఒక్కటి కూడా సీటు గెలుచుకోకపోవడం చూస్తుంటే భారతదేశం లో కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలిపేయడం పూర్తి అయిందని వారు ఎద్దేవా చేశారు. నిత్యం బిజెపి, నరేంద్ర మోడీ గారిపై అవాకులు ఇచ్చేవాకుల పేలి కమ్యూనిస్టులు కేవలం0.001 శాతం ఓట్లు కూడా తెచ్చుకోలేకపోయారు అని విమర్శించారు. నరేంద్ర మోడీ గారి సారథ్యంలోని



భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు, ప్రజలకు అనుగుణంగా, ప్రజలకు ఏది అవసరమో, ప్రజలకు ఏది కావాలో కేంద్ర ప్రభుత్వానికి తెలుసునని, రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ మరిన్ని రాష్ట్రాల్లో కూడా అధికారంలోకి వస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సింగరి శ్రీరంగయ్య, సింగరి లక్ష్మీనారాయణ, అసెంబ్లీ ఇన్చార్జ్ రంగనాథ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్, యువర్ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గజ్జల పృధ్వీరాజ్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాయలసీమ ఇన్చార్జి రజక కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, పట్టణ మాజీ అధ్యక్షులు ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు కృష్ణమోహన్ రాజు, రూరల్ అధ్యక్షులు శేషానంద రెడ్డి ,జిల్లా చేనేత కన్వీనర్ నారాయణస్వామి, యువ మొర్చా సింగర్ రవితేజ, వేణుగోపాల్ ,చెన్నా రంగనాయకులు, ఓబిరెడ్డి, భీమలింగేశ్వర్ రెడ్డి, యువరాజు, అనంత శివారెడ్డి, ఫయాజ్, నవీన్, అనంత శివారెడ్డి, శివ సంజీవ రాయుడు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండె నొప్పికి ఉచితంగా ఇంజక్షన్

### ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అశ్వత్ కుమార్



**కొత్తచెరువు మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలంలో నేటి సమాజంలో గుండె నొప్పితో బాధపడుతూ, గుండెపోటుతో చాలామంది మృతి చెందుతున్నారు. ఇటువంటి సమయంలో నేటి ప్రభుత్వం పేదల గుండెకు భరోసాగా, 45 వేల రూపాయలు విలువ చేసే ఇంజక్షన్ వేయించి, ప్రాణాల నుండి కాపాడటం జరుగుతోందని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అశ్వత్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ గుండెపోటు అనేది అధికంగా బీపీ, షుగర్ ఉన్నవారికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. చాతి నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆకస్మికంగా ఆయాసం రావడం, గుండె దడ రావడం, స్పృహ కోల్పోవడం లాంటివి గుండెపోటు లక్షణాలు అని తెలిపారు. ఇటువంటి లక్షణాలు ఉన్నప్పుడు వెనువెంటనే మొదటి గంటలోపు తాము ఇచ్చే వైద్య చికిత్సలతో పాటు ఇంజక్షన్ వేయించుకున్నప్పుడు పూర్తి దశలో ప్రాణము నుండి కాపాడగలమని వారు తెలిపారు. ప్రభుత్వమే 45 వేల రూపాయలు విలువచేసే ఇంజక్షన్ పేద ప్రజలకు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. స్టెమి గుండెకు భరోసాగా ఉంటుందని తెలిపారు. గుండెపోటు వచ్చిన గంటలోపే టెనెట్ ప్లేస్ అనే ఇంజక్షన్ తో ప్రాణాలను రక్షించే అవకాశం ఉందని తెలిపారు. పేదల కోసమే ప్రభుత్వం ఇటువంటి సేవలను నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఇప్పటివరకు మా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక పరీక్షలను నిర్వహించి మొదటి గంటలోనే టెనెట్ ప్లేస్ అనే ఇంజక్షన్ ను 24 మంది రోగులకు ఇచ్చి ప్రాణాలను కాపాడడం జరిగిందని తెలిపారు. వీటిపై ఆసుపత్రికి వచ్చే రోగులకు కూడా ప్రతిరోజు అవగాహన చేయడం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సేవలు పూర్తిగా ఉచితమని తెలిపారు. గుండెకు సంబంధించిన ఎటువంటి ఇబ్బందులు కలిగిన ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స తో పాటు గుండెపోటు భవిష్యత్తులో రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మహా కుంభాభిషేకం మహోత్సవ పోస్టర్లను ఆవిష్కరించిన నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరం లోని రైల్వే ఫీడర్ రోడ్డులో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మహా కుంభాభిషేకం మహోత్సవ పోస్టర్లను అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, ఆలయ కమిటీ ప్రధాన అర్చకుడు హరికిషోర్, ఆలయ కమిటీ ట్రెజరర్ తాళంకి వెంకటేష్ గుప్తా నేతృత్వంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహా కుంభాభిషేక విశిష్టతపై నగర మేయర్ మాట్లాడుతూ అనంతమైన దేవికి శక్తిని మరలా ప్రతిష్టించి ఆలయానికి దైవిక శక్తిని పెంపొందించే మహా అద్భుతమైన మహిమాన్వితమైన మహా కుంభాభిషేకాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా శుభాభి వందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ ...



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా బుక్కరా యసముద్రం మండలం కొర్రపాడు గ్రామానికి చెందిన గాజుల కామాక్షమ్మ, గాజుల వెంకటయ్య కుమారుడు జి.వెంకటేశ్వర్లు తాడిపత్రి పట్టణానికి చెందిన నీలి సలోచన శ్రీ జయరా ములు గారి కుమార్తె లావణ్య ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురము జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి.సి.వరుణ్, అనంతపురము నగర జనసేన పార్టీ అధ్యక్షులు పొదిలి బాబురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గం ఇంచార్జ్ సాకే మురళి, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్, జిల్లా కార్యదర్శిలు సంజీవ రాయుడు, ఇండ్ల కిరణ్ కుమార్, చొప్పా చంద్ర, జిల్లా సహాయ కార్యదర్శులు అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, మరియు నాయకులు బాలన్న (అడ్వకేట్), విజయభాస్కర్, వినయ్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారం దిశగా..

## టీడీపీ గ్రీవెన్స్

**ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో ఫిర్యాదుల స్వీకరణ**

**అర్బన్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కు దాదాపు 30అర్జీలు**

**రోడ్లు, డ్రైనేజీలు, చెత్త, ఇళ్ల పట్టాలపై అర్జీలు**

**ప్రతి సమస్యను ఎమ్మెల్యే దగ్గుపాటి పరిష్కరిస్తారన్న నాయకులు**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం తెలుగుదేశం పార్టీ గ్రీవెన్స్ సాగింది. ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్ర బాబు ఆదేశాల మేరకు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనలతో అర్బన్ టీడీపీ కార్యాలయంలో శనివారం గ్రీవెన్స్ నిర్వహించారు. రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీ నరసింహులు, పరమేశ్వర్, కొండన్న టిడిపి నాయకులు అర్జీలను స్వీకరించారు. నగరంలోని వివిధ కాలనీల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను చెప్పుకున్నారు. కొన్నింటిపై అర్జీలు సమర్పించారు. ముఖ్యంగా రోడ్డు సరిగ్గా లేదని, చెత్త ఎత్తడం లేదని, డ్రైనేజీలు తీయడం లేదని ఇళ్ల పట్టాలు కావాలని ఇలా పలు రకాల సమస్యలపై అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ డైరెక్టర్లు, టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు ఈ గ్రీవెన్స్ నిర్వహించి నట్టు చెప్పారు. ప్రజలు నుంచి వచ్చిన ప్రతి సమస్యను నోట్ చేసుకున్నామని వీటిన్నింటినీ ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి తీసుకెళ్తామన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే, అధికారుల సహకారంతో పరిష్కారం చూపిస్తామని వారు స్పష్టం చేశారు. అర్బన్ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఇది మంచి వేదికవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, ఈడిగ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు

**భీష్ముని జయంతి సందర్భంగా మహనీయుల చిత్రపటానికి క్షీరాభిషేకం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గంగపుత్ర వంశీకులైన బెస్తలు నేటికీ శ్రమ జీవులుగా ఉంటూ, వెనుకబాటుతనంతో కడు దరిద్ర జీవితాన్ని గడుపుతున్నారని, గంగపుత్రులందరూ సమన్వయంతో బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘటితంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని బెస్త సేవా సంఘం నియోజవర్గ అధ్యక్షులు బెస్త తిప్పయ్య, ఉపాధ్యక్షులు బెస్త ఎర్రి స్వామి పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఈశ్వరమ్మ దేవాలయంలో బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీష్మ జయంతిని పురస్కరించుకొని మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి క్షీరాభిషేకం నిర్వహించారు. బెస్త సేవా సంఘం ప్రతినిధులు బెస్త తిప్పయ్య, బెస్త ఎర్రి స్వామి మాట్లాడుతూ గంగపుత్రుడైన భీష్ముడు లేకుంటే భారతమే లేదని, ఇచ్చిన మాటకు కట్టుబడి అజన్మాంతం బ్రహ్మచారిగా ఉండి రాజ్యాధికారాన్ని సైతం త్యాగం చేసిన త్యాగమూర్తిగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. తన చేతిలో ఆయుధం ఉన్నంతవరకు ఎవరు జయించలేరని తెలుసుకున్న శ్రీకృష్ణుడు పాండవులను రక్షించడానికి భీష్ముని దగ్గరకు పంపి అతని మరణ రహస్యాన్ని చెప్పించినాడంటే ఆయన యొక్క ధైర్య సాహసాలు ఎంత గొప్పదో విదితమవుతుందని తెలిపారు. అలాంటి గంగపుత్ర వంశీకులైన బెస్తలు నేటికీ శ్రమజీవులు గానే ఉంటూ, సముద్ర వేటలో మత్స్య సంపదను సృష్టించి, ఈ దేశానికి ఆర్థికంగా ఎంతో ఆదాయాన్ని తెచ్చి పెడుతూ తాము మాత్రం వెనుకబాటుతనంతో కడు దరిద్రంతో జీవనం కొనసాగిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కనీస అవసరాలను తీర్చుకోలేని పరిస్థితుల్లో బెస్తలు జీవిస్తున్నారని, రాజకీయ పార్టీలకు కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగపడుతున్నామని, ఆర్థిక, రాజకీయ, సామాజికంగా అభివృద్ధిని సాధించలేకపోతున్నామని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్య ధోరణలు కనబరిచిన రాజకీయ పార్టీలను భూస్థాపితం చేయడానికి గంగ పుత్రులందరూ ముఖ్యంగా రాయల సీమలో బెస్త లందరూ బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో తమ హక్కుల సాధన కు నిరంతర పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం గౌరవ అధ్యక్షులు బెస్త రామన్న, ప్రతినిధులు బెస్త రామాంజనేయులు, బెస్త వెంకటేశులు, బెస్త సంఘం పట్టణ కార్యదర్శి బెస్త ఎర్రి స్వామి, వీరేష్, సాయి కృష్ణ, సర్వేష్, భీమ, శ్రీనివాసులు, మురళి, పకీరప్ప, అనిల్ కుమార్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో

## భాజపా జయ కేతనం

**టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్న ఉరవకొండ భాజపా శ్రేణులు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని భాజపా విజయం సాధించిందని, ఢిల్లీ అసెంబ్లీ 70 స్థానాలలో భాజపా 48 స్థానాల్లో విజయఢంకా మోగించి అక్కడ కాషాయ జెండా ఎగరవేసిందని ఉరవకొండ నియోజకవర్గ భాజపా నాయకురాలు దగ్గుపాటి సౌభాగ్య, పార్టీ మండల అధ్యక్షులు ధనుంజయ, నాయకులు జెట్టి గోపాల్, దగ్గుపాటి శ్రీరామ్ హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీలో డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి రావడంతో భాజాపా శ్రేణులు శనివారం పట్టణంలోని గడియార స్తంభం వద్ద సంబరాలు చేసుకున్నారు. పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి, ఒకరినొకరు మిఠాయిలు తినిపించుకొని , ఢిల్లీ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని మరోసారి రుజువు చేశారని భాజపా శ్రేణులు పేర్కొన్నారు. వికసిత్ భారత్ 2047 సాధన ప్రధాని నరేంద్ర మోడీ కృషితో నెరవేరుతుందని ధీమా వ్యక్తం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కూటమి పార్టీల సహకారంతో దేశంలో అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. గత ఐదేళ్ల వైకాపాలనలో ఆర్థికంగా చితికిపోయిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం ఎంతగానో సహకరిస్తున్నట్లు కొనియాడారు. రాజధాని అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, పోలవరం ప్రాజెక్ట్, రహదారులు, ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి రూ కోట్లల్లో నిధులు మంజూరు చేస్తున్నట్లు, కేంద్రానికి రాష్ట్ర భాజపా తరపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులకు కురుబ లాలెప్ప, మాలపాటి హరిప్రసాద్, సిద్ధప్ప, ఖలందర్, ఆచారి, బెస్త రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీతో నేషనల్ హైవే అధికారుల చర్చలు



**శింగనమల,మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని శింగనమల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తో మరవకొమ్మ రోడ్డును జాతీయ రహదారితో కలిపే విషయమై నేషనల్ హైవే అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.గత నెల రోజుల క్రితం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ శింగనమల మరవకొమ్మ రోడ్డు కనుమరుగు గాకుండా చూడాలని జిల్లా కలెక్టర్, హైవే అధికారులతో కలిసి మరవకొమ్మ క్రాసుని పరిశీలించడం జరిగింది.ఈ నేపథ్యంలో హైవే అధికారులు స్పందించి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తో సమావేశం అయ్యారు. శింగనమల మరవకొమ్మ రోడ్డు కు అనుసంధానం చేసే క్రమంలో హైవే రోడ్డు లో అండర్ పాస్ రోడ్డు ఏర్పాటు గురించి చర్చించి, పై అధికారులకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

# రంగనాథ స్వామి, శనేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు




మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తిరుమల దేవర పల్లి గ్రామం లో ప్రసిద్ధి చెందిన రంగనాథ స్వామి, శనేశ్వరా స్వామి దేవస్థానంలో శనివారం వైభవంగా ఉత్సవాలు గ్రామ ప్రజలు నిర్వహించారు. తొలుతగా ఆలయ అర్చకులు తెల్లవారుజామున నుండే స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి, అనంతరం వివిధ రకాల పుష్పాలతో స్వామి వారిని అలంకరించారు. అనంతరం ఆలయ అర్చకులు గ్రామ ప్రజల తో కలిసి స్వామి వారికి భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అక్కడకు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అర్చకులు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు,భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బిజెపి ఘన విజయంపై హర్షం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ 27 సంవత్సరాల తరువాత ఢిల్లీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన సందర్భంగా హిందూపురం పట్టణ అధ్యక్షులు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ నందు, బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్ మాట్లాడుతూ 10 సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న ఆప్ ఆద్మీ పార్టీ అవినీతిలో కూరుకుపోయి లిక్కర్ స్కామ్ లు చేసిన ఫలితంగా ప్రజలు వారి పార్టీ గుర్తు అయిన చీపురుతోనే ఢిల్లీ ప్రజలు ఊడ్చేశారని కేంద్రంలోనూ, రాష్ట్రం లోను డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే భారతదేశ అభివృద్ధి సాధ్యం అని ఢిల్లీ ప్రజలు నమ్మి అఖండ విజయాన్ని అందించడం చాలా సంతోషం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఇంచార్జ్ పిడి పార్థసారథి, కె వి చలపతి, జనసేన ఇన్చార్జ్ ఆకుల ఉమేష్, మేడం వరప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్ సతీష్ కుమార్, దుర్గ నవీన్, శంకర్, తిరుమలేష్, చక్రి, కొల్లకుంట శేఖర్, బాబు, దివాకర్ నాయుడు, మోహన్, రమ్య, మహేష్, బండి కిష్టప్ప, సునీల్ కుమార్, శేఖర్, వెంకటరామిరెడ్డి, బద్రి, సునీల్ కుమార్, సద్లపల్లి కిష్టప్ప, శ్రీనివాసులు, చిరంజీవి, నరేష్ కుమార్, సుబ్రహ్మణ్యం, నాగరాజు, నవీన్, కీర్తి, ప్రసాద్, పాత లింగ, లక్ష్మి నారాయణ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భీష్మ ఏకాదశి



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని అనంత గజగరుడ లక్ష్మీనారాయణస్వామి(తగ్గు దేవాలయం) ఆలయం, రంగసుభే ఫిర్కా భగవాన్ దాస్ విఠోబస్వామి దేవాలయం లో శనివారం భీష్మ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో మూల విరాట్లకు అభిషేకాలు, విశేష పూజలు చేపట్టారు. విష్ణు సహస్ర నామ పారాయణం చేపట్టారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేతం గా స్వాముల వారిని పల్లకీలో ఉంచి ప్రాకారోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రాం గణం గోవింద నామ స్మరణలతో మారుమోగింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు.

# బిజెపి నాయకుల సంబరాలు

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ 27 సంవత్సరాల తరువాత ఢిల్లీ ఎన్నికలలో విజయం సాధించిన సందర్భంగా శనివారం భారతీయ జనతా పార్టీ చిలమత్తూరు మండల శాఖ ఆధ్వర్యంలో సాయంకాలం అంబేద్కర్ సర్కిల్ నందు వేడుకలు నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పటాకులు కాల్చి స్వీట్లు పంపకం జరిగింది. జై నరేంద్ర మోడీ జై జై నరేంద్ర మోడీ, నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సి. చంద్రశేఖర్, బలాపురం శ్రీనివాసులు, ఎస్ లక్ష్మీనారాయణ, బి మల్లికార్జున, ఆరుమా కులపల్లి రామచంద్ర, అంపన్న, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చిన రాప్తాడు ఎమ్మెల్యే

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎన్నికల ప్రచార సమయంలో ఆత్మకూరు మండల తలుపూరు గ్రామ ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చిన అప్పటి మాజీ మంత్రి, ప్రస్తుత రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే నెరవేర్చి ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చారని టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఆయన టిడిపి నాయకులతో కలిసి కళ్యాణదుర్గం మెయిన్ రోడ్ నుంచి తలుపురు గ్రామానికి వేసిన తారు రోడ్డును పరిశీలించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలోనే కళ్యాణ దుర్గం రోడ్ నుంచి తలుపూరు వరకు రూ. కోటి 20 లక్షల తో తారు రోడ్డు వేశారన్నారు. దీనితో గ్రామస్తులకు నేరుగా గ్రామం నుంచి ఇతర గ్రామాలకు వెళ్లకుండా అనంతపురం చేరుకోవచ్చు ఎన్నో ఏళ్ల నుంచి తారు రోడ్డు కావాలని ఎవరిని అడిగినా పట్టించుకోలేదన్నారు. పరిటాల సునీతమ్మ ప్రత్యేక చొరవ చూపించింది అందుకు గ్రామస్తులు



హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి, నాయకుడు విశ్వనాథ్ రెడ్డి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు. త్వరలోనే మాజీ మంత్రి, ఎమ్మెల్యే చేత రోడ్డు ప్రారంభిస్తామన్నారు. తారు రోడ్డు వేయించినందుకు మాజీ మంత్రి పరిటాల సునీతమ్మకు తలుపురు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# స్పోర్ట్స్ కిట్ వితరణ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర అనంతపురం అనుబంధ సంస్థలు, యువజన సంఘాలు ,మహిళా మండళ్ల కు స్పోర్ట్స్ మెటీరియల్ అందజేశారు. ముఖ్య అతిథులుగా హరీష్ కుమార్ యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ హరీష్ కుమార్ యాదవ్ , నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం ఇంచార్జ్ జి. శ్రీనివాసులు , జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాతి భరత్, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్, జయ మారుతి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సత్య సౌమ్య, లహరి, యువజన జాగృతి సొసైటీ అధ్యక్షులు వెంకటేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు నాయకత్వ లక్షణాలను కలిగి ఉండి రాజకీయాలలో రావాలని పేర్కొన్నారు. యువత చదువుతోపాటు పాటు క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పేర్కొన్నారు. యువతకు




అపారమైన అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకుని ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానానికి చేరుకోవాలని పేర్కొన్నారు. వివిధ యువజన సంఘాలు, మహిళా మండళ్ల కు స్పోట్స్ మెటీరియల్ ను అందజేశారు. యువతీ యువకులకు ప్రశంసా పత్రాలు మెడల్స్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు అంబరీష్, ప్రవీణ్ నాయక్, కార్తీక్, శ్రీనాథ్, ఎన్‌సీసీ కాడేట్లు , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ,యువతీ యువకులు పాల్గొన్నారు.

# పేకాట, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయండి

## - బోర్డర్ చెక్ పోస్టులలో నిత్యం నిఘా ఉంచి తనిఖీలు చేపట్టాలి - ఎస్పీ వి రత్న

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో ఎక్కడా పేకాట, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఎప్పటికప్పుడు వాటిని అణిచివేసే దిశగా వాటిపై ఉక్కు పాదం మోపాలని జిల్లా ఎస్పీ వి రత్న పోలీస్ అధికారులకు ఆదేశించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. సబ్ డివిజన్ వారీగా డీఎస్పీలు సిఐలతో జిల్లాలోని లాంగ్ పెండింగ్ కేసులతో పాటు, ముఖ్యమైన కేసులపై సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా జిల్లాలోని ముఖ్యమైన కేసులు గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీ, ఎస్టీ, ఫోక్సో, మర్డర్, చోరీల గురించి ఆయా సబ్ డివిజన్ వారిగా ఆరా తీశారు. ఇప్పటికే ముద్దాయిలు అరెస్ట్ అయిన కేసులలో త్వరిత గతిన ఛార్జ్ షీట్ దాఖలు చేసి, భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజు వాహనాలు తనిఖీలు చేపట్టాలని బోర్డర్ చెక్ పోస్ట్ లలో నిత్యం నిఘా ఉంచి పక్క రాష్ట్రాల నుండి ఎటువంటి వాహనాలు వస్తున్నాయి, ఎవరెవరు వస్తున్నారు అన్న వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. టెక్నాలజీ, ఈ సాక్ష్య యాప్, డిజి లాకర్ యాప్ గురించి అధికారులకు వివరించారు. డ్రోన్ సిసి కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయా వెంటనే తెలుసుకోవాలన్నారు. గంజాయి, డ్రగ్స్, సైబర్ నేరాలపై దృష్టి సారించాలన్నారు.



ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దృష్టి కేంద్రకరించి, గ్యాంబ్లింగ్ మట్కా శిబిరాల పైన,తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో గస్తీ విధుల్లో అప్రమత్తంగా తిరుగుతూ పాత నేరస్థులను తనిఖీ చేసి నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వహించి పోలీస్ వ్యవస్థకు మంచి పేరు వచ్చే విధంగా బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు డీఎస్పీలు విజయకుమార్, మహేష్, హేమంత్ కుమార్, ఆదినారాయణ, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, డిసిఆర్‌బి సిఐ శ్రీనివాసులు, సైబర్ సెల్ సీఐ తిమ్మారెడ్డి, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, డిటిఆర్‌బి సిఐ సతీష్ ఐటి కోర్ ఇన్చార్జ్ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# కోడి రంగనాథ స్వామికి ఘనంగా జ్యోతుల ఊరేగింపు

లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండల పరిధి లో శిరివరం గ్రామంలో వెలిసిన కోడి రంగనాథ స్వామి బ్రహ్మ రథోత్సవంలో బాగంగా శనివారం స్వామి వారికి మహిళలచే జ్యోతులు ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించారు. సం దర్భంగా గ్రామంలో ప్రతి ఇంటి నుంచి జ్యోతులు ఊరేగింపు భక్తిశ్రద్ధలతో సిరివరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అక్కడ నుండి దేవాలయం వరకు వెళ్లి దీపోత్సవం, జ్యోతులను స్వామివారికి సమర్పించారు. స్వామి వారికి , అభిషేకాలు, పూజ, హోమములు ఘనంగా నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వినియోగం, మహామంగళహారతి జరిగింది. సాయంత్రం స్వామి వారికి కల్యాణోత్సవం, ప్రాకారోత్సవం ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేత్రావతి, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.



# శిథిలావస్థలో ఉన్న పేరూరు డ్యామ్‌కు కొత్త కళ..

**ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలలోపే మరమ్మత్తులు**





**రామగిరి మేజర్ న్యూస్:** శిథిలావస్థలో ఉన్న పేరూరు డ్యామ్ కు కొత్త కల సంతరించు కోబోతోంది. పరిటాల సునీతమ్మ చొరవతో ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల లోపే ప్రభుత్వం నుంచి ఒక కోటి 20 లక్షల మంజూరు కావడం తక్షణమే వాటి మరమ్మతులకు శ్రీకారం చుట్టడం జరిగింది. శనివారం ఉత్తరప్రదేశ్ నుంచి టెక్నీషియన్స్ ను పిలిపించి విరిగిపోయిన గేట్ల మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు పేరూరు డ్యామ్ ను టెక్నీషియన్స్ తో పాటు పరిశీలించారు. ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు మాట్లాడుతూ పరిటాల కుటుంబం అంటేనే అభివృద్ధికి మారుపేరని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలకే పేరూరు డ్యామ్ కు కొత్తకల ఏర్పడటానికి కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. పేరూరు డ్యామ్ నూతన మరమ్మతుల సందర్భంగా రైతులు టిడిపి కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసి, రాప్తాడు శాసనసభ్యురాలు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ , ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేరూరు రామంజి, మానేరు ఓబుళపతి, టిడిపి యువ నేతలు పాల్గొన్నారు.

# చెస్‌తో మేధాశక్తిని పెంపొందించుకోవచ్చు





**--రాష్ట్రస్థాయి చెస్ టోర్నీ ప్రారంభంలో అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ**

**ధర్మవరం మేజర్ న్యూస్:** చెస్ క్రీడతోమేధాశక్తిని పెంపొందించుకోవచ్చని ఏపీ చెస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని కొత్త పేట శ్రీఉషోదయ ఇంగ్లీషుమీడియం పాఠశాలలో శనివారం హైట్రో చెస్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన- 7వ రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ పోటీలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపీ చెస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ రాఊ కార్యదర్శి సుమన్ ప్రారంబించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి దాదాపు 270 మంది చెస్ క్రీడాకారులు ఈ టోర్నీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమన్నారు. ముఖ్యంగా చెస్ క్రీడ అంటే మెదడును ఉపయోగించే ఆటేదన్నారు. ఈ క్రీడ వల్ల మేధస్సును పెంపొందించుకోవచ్చన్నారు. ప్రతి ఏటా ఇదే పాఠశాలలో రాష్ట్రస్థాయిలో చెస్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి క్రీడల్లోనూ గెలుపోటములు సహజమని వాటిని స్పోర్టివ్ గా తీసుకోవాలన్నారు. ఆదివారం ముగింపు టోర్నీ ఉంటుందని, ఇందులో విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని హైట్రోచెస్ అకాడమి అధ్యక్షుడు జాకీహుస్సేన్ తెలిపారు. యువర్స్ ఫౌండేషన్ ప్రసిడెంట్ శీలానాగేంద్ర, సెక్రటరీ జయరాం, ట్రెజరర్ వంకదాని మోహన్, ఆర్గనైజింగ్ ప్రసిడెం ట్ చాంద్ బాషా,టోర్నీ హనరబుల్ ప్రసిడెంట్ డాక్టర్ బీవీ సుబ్బారావు, చెస్ అకాడమీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జాకీరుస్సేన్, ఫాస్ట్ ప్రసిడెంట్వైకే శ్రీనివాసులు, జాయింట్సెక్రటరీ గర్రె రమేశ్ బాబు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సీఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తోంది



**-సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత**
**-నియోజకవర్గంలోని 5మందికి 3లక్షల విలువ చేసే చెక్కులు అందజేత**

**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్** క్లిష్ట సమయాల్లో ఆరోగ్యశ్రీ వర్తించని వారిని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం ఆదుకుంటోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని ఐదు మందికి ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు పొందిన వారికి ఈ సాయం అందింది. ఇందులో ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మంగలి రామకృష్ణకు రూ.73,961, అనంతపురం రూరల్ మండలం మన్నీల గ్రామానికి చెందిన అన్నగిరి నారాయణస్వామికి రూ.78,819, కామారు పల్లి గ్రామానికి చెందిన బండి చంద్రశేఖర్ కు రూ.93,162, కొడిమి గ్రామానికి చెందిన బ్యాళ్ల లింగమ్మకు రూ. 37,030, రాప్తాడు మండలం బుక్కచెర్ల గ్రామానికి చెందిన అవిలిగొండ పార్వతికి రూ.20వేల రూపాయల చెక్కులు అందజేశారు. మొత్తం రూ.3,02,972 రూపాయలు సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు అందింది. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో చెక్కులు అందజేయగా వారు ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో ఎంతో ఉదారంగా స్పందిస్తున్నారని అన్నారు. పేద ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## సంబరాలు జరుపుకున్న బిజెపి శ్రేణులు



**రొద్దం, మేజర్ న్యూస్.** భారతదేశ రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్న శుభ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు కేఈ పవన్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ శ్రేణులు రొద్దం మెయిన్ బజార్ నందు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. భారతీయ జనతా పార్టీ ఢిల్లీలోనే కాక యావత్ భారతదేశం అంతట విజయకేతనం ఎగురవేయాలని ఆకాంక్షించారు. విజయానికి కృషి చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,కు ఎన్డీఏ కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధరప్ప, వేణుగోపాల్, తోగట రవిశంకర్, మహాదేవ్, మోహన్, ప్రకాష్, సురేష్ ,రాజు, రుద్రమ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## జానకీరాముల ఆలయ అభివృద్ధికి విరాళం



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని తారాకరామాపురంలో వెలసిన శ్రీజానకీరాముల దేవాలయ అభివృద్ధికి చేనేత ప్రముఖులు, టీడీపీ నాయకులు సంధారాఘవ రూ.1లక్ష విరాళం అందజేశారు. ఈ మేరకు ఆలయ కమిటి సభ్యులు శనివారం సంధా రాఘవను కలిసి ఆలయ అభివృద్ధికి నీ వం తు సహాయ సహకారాలు అందిం చాలని కోరగా ఆయన రూ.1లక్ష విరాళం అం దజేశారు. సంధారాఘవ పట్టణంలో పలు సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు.పేద విద్యార్థులకు, క్రీడాకారులకు తదితర సేవా కార్యక్రమాల కోసం సంధారాఘవను ఆశ్రయించగా తక్షణమే స్పందిస్తూ ఆదుకుంటున్నట్లు పలువురు పేర్కొంటున్నారు

## ముగిసిన భద్రావతి భావనారుషీంద్రుల కల్యాణోత్సవాలు



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని మార్కెండేయస్వామి దేవాలయం లో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న భద్రావతి భావనా రుషీంద్రుల కల్యాణోత్సవాలు శనివారం ముగిశాయి. చివరి రోజు స్వామివారికి ప్రత్యేకంగా అలంకరించి అర్చకులు వేదమంత్రాల మధ్య పంచామృ తాభిషేకం, షోడశోపచార పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేలాది మంది కుల బాంధవులమధ్య వసంత మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. హోమాలు నిర్వహించారు. సాయంత్రం శయనోత్సవ కార్యక్రమాన్ని సాంప్రదాయ పద్ధతిలో అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలీయ బహుత్తమ సంఘం అధ్యక్షులు పుత్తారుద్రయ్య, ఉ పాధ్యక్షులుజింకా నాగభూషణ, ప్రధానకార్యదర్శి మెటికల బాలకుళ్లాయప్ప, కోశాధికా రివడకల భాస్కర్, సహాయ కార్యదర్శులు పోలంకి వెంకటరామయ్య,పోలంకిలక్ష్మీనారాయణ,బుదారపు శ్రీనివాసులు, గుర్రం లక్ష్మీనారాయణ, గుర్రంగంగాధర్, వద్ది శివ,ఊట్ల నరేంద్ర, జింకాగోవిందు, మారా పురునక్షత్రం, సేపూరి ప్రకాశ్, జాన పాటి మోహన్, కనమాగటి చంద్రశేఖర్, యాదవరాము, నల్లగుండ్ల మార్కెండేయ, ఆర్వేటి ధనుంజయ పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో గోరంట్లలో సంబరాలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఢిల్లీ ఫలితాలతో దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ గడ్డపై కాషాయ జెండా రెపరెపలాడుతున్న దృశ్యాన్ని చూసి ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయని మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొని సంబరాలు చేసుకున్నారు. శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ నాయ కత్వంలో గోరంట్ల పట్టణంలోని ప్రధాన కూడలిలో బాణా సంచా పేల్చి స్వీట్లు పంచి, భారత్ మాతాకీ జై నినాదాలతో భారతమాత ముద్దుబిడ్డ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో ఎన్డీఏ కూటమి మరిన్ని విజయాలు సాధించాలని ఢిల్లీ విజయం వైపు నడిపించిన బిజెపి నాయకులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులందరికీ ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, నాగరాజ్ యాదవ్, మేదర్ శ్రీనివాసులు, వెంకటాచలం, ముంతాజ్,వడల చంద్ర శేఖర్ రెడ్డి, శంకర్, జేకే జగన్ మోహన్ ,లక్ష్మారెడ్డి, నరసింహులు, కాచర్ల హరీష్, లక్ష్మీనరసు, అశోక్, కుర్ర ఆంజనేయులు, వెంకటేష్, కళ్యాణ్, ముద్దుకృష్ణ ,బజంత్రీ నాగరాజ్, మాల సూరి మరియు మండల బిజెపీ నాయకులు పాల్గొన్నారు.

## రెండు ట్రాక్టర్ల వరిగడ్డి అగ్నికి ఆహుతి..

**లక్ష రూపాయల ఆస్తి నష్టం..**



**రామగిరి మేజర్ న్యూస్:** మండలం లోని పేరూరు పంచాయతీలోని పెద్దయ్య గారి కొట్టాల గ్రామంలో చిన్న వరద అనే రైతు యొక్క పొలంలో దారిన వెళ్లేవారు రోడ్డు పక్కన నిప్పు వేయడంతో రెండు ట్రాక్టర్ల వరిగడ్డి అగ్నికి ఆహుతి అయింది అని రైతు చిన్న వరద వాపోయారు. అలాగే బైక్ టైర్లు, ఇరవై వేలు విలువగల డ్రిప్ పివిసి పైపులు కూడా అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ సంఘటన తెలుసుకున్న మండల టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అధైర్య పడవద్దని రైతును ఓదార్చి తెలుగుదేశం ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని తప్పకుండా ఆదుకుంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. నష్టపోయిన రైతు చిన్న వరద మాట్లాడుతూ దాదాపుగా లక్ష రూపాయల వరకు నష్టం జరిగిందని ఆయన వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. మన్నేరు ఓబులపతి తదితరులు పరిశీలించారు.

## బిజెపి శ్రేణుల సంబరాలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపొందడంతో శనివారం బిజెపి నాయకులు స్థానిక అంబేద్కర్ కూడలి లో సంబరాలు జరుపుకున్నారు. టపా సులు కాల్చి, కేకు కట్ చేశారు. గత 27 సంవత్సరాలుగా ఢిల్లీ గద్దపై ఉన్న పార్టీలను ఓడించి నేడు బిజెపి జెండా తో ఘన విజయం సాధించినం దుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బిజెపి అగ్ర నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు, వీరాంజి, రంగారెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, సురేష్, అశ్వర్థప్ప, వెంకటరమణ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బైకు దొంగలను పట్టుకున్న పోలీసులు..




రొళ్ల మేజర్ న్యూస్:కర్ణాటక రాష్ట్రం మధుగిరి తాలూకాకు సంబంధించిన ఇద్దరు యువకులు రొళ్ల పరిసర ప్రాంతాల లో దోసకాయల వ్యాపారం చేసుకుంటూ చెడు వ్యసనాలకు బానిసలై జల్సాలకు అల వాటు పడి డబ్బుల కోసం రొళ్ల మరియు గుడిబండ ప్రాంతాలలో గత 20 రోజులుగా బైకులు దొంగతనాలు చేసున్నారు విషయం తెలుసుకున్న సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న పెనుగొండ డిఎస్పి వారి సిబ్బంది తో కలిసి పగడ్బందీగా గస్తీ నిర్వహించి నిన్నటి రోజు దొంగతనాలకు పాల్పడుతున్న మధుగిరి తాలూకా యువకులను ఇద్దరినీ అదుపులోకి తీసుకొని విచారించి..వారి వద్ద నుండి రొళ్ల మండలానికి సంబంధించిన మూడు గుడిబండ మండలానికి సంబంధించినది ఒకటి మొత్తం నాలుగు బైకులు పోలీసులు వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నా రని రూరల్ సీఐ రాజ్ కుమార్ తెలియజేశారు.

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ పరీక్ష

లేపాక్షి, మేజర్ న్యూస్: స్థానిక నవోదయ పాఠశాలలో శనివారం జరిగిన నవోదయ 9వ తరగతి ప్రవేశ పరీక్ష కు 1084 మందికి గాను 849 మంది హాజరు కాగా అదే రోజు హిందూపురం లోని నాలుగు సెంటర్లలో జరిగిన 11 వ తరగతి ప్రవేశ పరీక్షకు 1228 మందికి గాను 919 మంది హాజరయ్యారని ప్రిన్సిపాల్ యం.నాగరాజు ప్రకటనలో తెలియజేశారు.ఈ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన జిల్లా విద్యాశాఖ సిబ్బందికి, పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లో..

### - డాక్టర్ రాజేంద్ర



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రతి చిన్నారి విద్యార్థి స్థాయి నుంచి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత భద్రత, హద్దు దాటి ప్రవర్తించే వారిపట్ల జాగ్రత్త కలిగి ఉండా లని, ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని శనివారం స్థానిక బీసీ బాలికల వసతి గృహంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాజేంద్ర విద్యార్థులకు సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రవేశ సమయంలో కొద్దిపాటి అస్వస్థత గురైన , ఆహారం, తాగునీరు కలుషితమైన, దీర్ఘకాలంగా వ్యాధి పీడించిన తమ ఉన్నతాధికార దృష్టికి తీసుకొని వెళ్లాలన్నారు. వైద్య సాయం సత్వరమే పొందాల న్నారు, పరిశుభ్రమైన ఆహారం, అలవాట్లు శరీరానికి శక్తిని ఆరోగ్యాన్ని ఇస్తాయన్నారు. అనంతరం విద్యార్థులతో కలసి వసతి గృహంలో మధ్యాహ్న భోజనాన్ని ఆరగిం చారు. ఈ కార్యక్రమం లో వసతి గృహ సంరక్షణ అధికారి సులోచన, వైద్య సిబ్బంది విజయకుమారి, కావేరి, హృదయాంజలి, నాగరాజు, శివమ్మ, వసతి గృహ సిబ్బంది విద్యార్థులు పాల్గొ న్నారు.

## స్పందన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

### - టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి..

మడకశిర మేజర్ న్యూస్:ఫిబ్రవరి పదవ తేదీన మడకశిర పట్టణంలో జిల్లా స్థాయి స్పందన కార్యక్రమన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండమల తిప్పేస్వామి సమావేశంలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో తిప్పేస్వామి తో పాటు మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి కోట్ల రంగే గౌడ్ పుల్లయ్య ఇంచార్జ్ నాగరాజు కౌన్సిలర్లు ఉమా శంకర్ బలరాం శ్రీనివాసున్ హనుమంతు ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్‌ను ఘనంగా సన్మానించిన తెలుగుదేశం నాయకులు

**హిందూపురం మేజర్ న్యూస్ :** పద్మభూషణ్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సారథ్యంలో హిందూపురం మున్సిపల్ చైర్మన్ గా సీనియర్ టీడీపీ నాయకులు, పట్టణ అధ్యక్షులు,6 వార్డ్ కౌన్సిలర్ డి.ఈ.రమేష్ ఎంపికైన తరుణంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకుంటున్నారు. అదేవిధంగా స్థానిక మున్సి పల్ పరిధిలోని మోడల్ కాలనీ 11 వ,12 వ వార్డుల తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు శనివారం మున్సిపల్ చైర్మన్ కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు చైర్మన్ కు పూలమాలలు వేసి, దుశ్శాలువాల తో ఘనంగా సన్మానించారు. పుష్ప గుచ్ఛలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మోడల్ కాలనీలో నీటి సమస్యలు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు ఇలాంటి అనేక సమస్యలను ఆయనకు విన్నవించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రం లోనే హిందూపురానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో పట్టణానికి నీటి సమస్య లేకుండా అనేక కోట్లను వెచ్చించి గొల్లపల్లి రిజర్వాయర్ నుండి పైప్లైన్ ద్వారా తాగు నీటిని అందించడం జరిగిందన్నారు.



అదేవిధంగా మున్సిపల్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహి స్తున్నామని, ప్రతి వార్డును అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని, వెంటనే మోడల్ కాలనీ కి సంబంధించిన సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నాయకులు తనపై అభిమానంతో శుభాకాంక్షలు తెలిపినందుకు వారికి ధన్య వాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయ కులు ఎన్. వి. రామాంజనేయులు, అయూబ్, నాగేష్, చలపతి, రవి, సనా వుల్లా, గంగాధరప్ప, ఆది, శ్రీనివాసులు, ఆశాబి, వెంకటేష్ తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన సీఐ

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో మడకశిర మండలం టిడిపల్లి తండాకు చెందిన గాయత్రి మాట్లాడుతూ తన బంధువులు గొడవపడ్డారని స్టేషన్ కు వెళ్తే సీఐ వారిని విచారించకుం డా ప్రతి 10 నిమిషాలకు ఒకసారి నన్ను లోపలికి రమ్మని పిలిచి నా కుటుంబ నేపథ్యం గురించి సీఐ తెలుసుకోవడం జరిగిందన్నారు. ఇదే కాకుండా నేను ఒంటరి మహిళ అని తెలుసుకొని నీకు మరో పెళ్లి చేసుకునే ఉద్దేశం ఉందా లేదా అంటూ గుచ్చి గుచ్చి మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. అసభ్యకరంగా ప్రవర్తించడంతో నేను భయపడి బయటకు వచ్చేసినట్లు తెలిపారు. మరోసారి విచారణ పేరుతో లోపలికి పిలవడం ఇలా రాత్రి 10 గంటలైనా స్టేషన్ లో నన్ను ఉండమన్నారని బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం కోసం ఎవరు పోలీసు స్టేషన్ మెట్లెక్కినా మహిళల పట్ల సిఐ రామయ్య అసభ్యకరంగా మాట్లాడుతున్నారని దీనిపై విచారణ జరిపించాలని కోరారు. ఎస్పీ మహిళ కావడంతో ఆమె వద్ద నా



సమస్యను విన్నవించుకుంటే న్యాయం జరుగుతుందని ఇక్కడకు వచ్చినట్లు బాధితురాలు గాయత్రి తెలిపారు.

# కాలుష్యానికి కారణమైన ఫ్యాక్టరీలపై చర్యలు తీసుకోండి

### - ప్రజా సంఘాలు డిమాండ్

హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండల పరిధిలోని తూమకుంట పారిశ్రామిక వాడలో అధిక కాలుష్యానికి కారణమైన ఫ్యాక్టరీలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపుగా 144 ఫ్యాక్టరీలు ఉండగా అందులో కొన్ని ఫ్యాక్టరీల నుండి కలుషితమైన కెమికల్ నీరు ను కాళీ ప్రదేశాలలో తీసుకొచ్చి వదలడం వలన దాదాపు చుట్టుపక్కల కనీసం గడ్డి మలిచే దానికి కూడా వీలు లేక మట్టి మొత్తం కలుషితమైనది.పశువులకు మేత కూడా కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడింది .పశువులకు, మనుషులకు అంటువ్యాధులు కూడా వచ్చినాయి కలుషితమైన గాలి వల్ల, ఇక్కడ భూగర్భ జలాలు కూడా కలుషితమైపోయి ఇక్కడ చుట్టుపక్కల ఉన్న బోరు వాటర్ తాగడం వల్ల అనేక అంటు వ్యాధులు వస్తున్నాయి. చిన్నపిల్లలు ముసలి వాళ్లకు శ్వాస కోశ అంటు వ్యాధులు వస్తున్నాయి. దీనిపై మండల తాసిల్దార్ , ఏపీఐఐసీ సిబ్బంది, పర్మిషన్ ఇచ్చిన



పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి అధిక కాలుష్యానికి కారణమైన ఫ్యాక్టరీల పై చర్యలు తీసుకొని అటువంటి ఫ్యాక్టరీలను సీజ్ చేసి ముప్పు నుండి ప్రజలను కాపాడాల్సింది గా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు,అడ్వకేట్ కె. రవికుమార్, దళిత సమైక్య జిల్లా అధ్యక్షులు ఎస్. నారాయణ, జై భీమ్ రావు భారత్ పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఊటుకూరు నాగరాజు పాల్గొన్నారు.

## భాజపా నాయకుల సంబరాలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : ఢిల్లీ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించడం పై మండల కేంద్రంలో కన్వీనర్ వేమ నారాయణ ఆధ్వర్యంలో శనివారం బస్టాండ్ కూడలిలో బాణాసంచా పేల్చి కేకు కోసి ఒకరికొకరు తినిపించుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. కన్వీనర్ మాట్లాడుతూ దేశ ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి విశ్వాసులై ఉన్నారని, ప్రతినిత్యం ప్రజా సంక్షేమానికై మరి తపిస్తున్నారని ప్రజలే నా దేవుళ్ళుగా భావించి వారి సంక్షేమం కోసం మోడీ ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమ పథకాలు పట్ల ప్రజలు విశ్వాసనీ యులై ఉన్నారని, అందులో భాగంగా ఢిల్లీ పీఠాన్ని భాజా పాకు పట్టం కట్టారని, బిజెపి విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. సీనియర్ నాయకులు కేసి వెంకటనారాయణ, రఘునాథ్ రెడ్డి, రామాంజనేయులు, వేమయ్య, గంగన్న తదితరులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇమామ్,మౌజన్‌ల సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే రాక

తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని ఇమామ్, మౌజన్ ల నేడు మండల కేంద్రం సమీపంలోని మండ్లిపల్లి మిట్ట ఎస్ ఎం ఎస్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు సన్మాన కార్యక్రమానికి మండలంలోని ఇమామ్, మౌజన్, ముస్లిం సోదరులు లతోపాటు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## దత్తతత్వం త్వరగా బోధపడదు..

# ధార్మిక, ఆధ్యాత్మిక చింతన మరవకండి

### – అన్నదానంలో భక్తులు భుజించే ప్రతి ముద్ద భగవంతునికి చేరుతుంది

### – మైసూరు దత్తపీఠం ఉత్తరోత్తర పీఠాధిపతి విజయానందతీర్థ స్వామీజీ

**పామిడి, మేజర్ న్యూస్ :** దత్తతత్వం అందరికీ అర్థం కాదని, త్వరగా ఎవరికీ బోధపడ దని మైసూరు దత్తపీఠం ఉత్తరోత్తర పీఠాధిపతి విజయానందతీర్థ స్వామీజీ పేర్కొ న్నారు. పట్టణంలోని అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రంను శనివారం ఆయన సందర్శించారు. ముందుగా అనఘా ఆత్రేయ దత్తునికి ప్రత్యేక పూజలు, కార్యసిద్ధి వినాయకునికి విశేష పూజలు మంగళ హారతి ఇచ్చారు. నూతనంగా ప్రతిష్ఠించిన నవగ్రహ విగ్రహాల మండపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఉపన్యసించారు. జ్ఞానమూర్తి, సీతమ్మ దంపతుల కృషి ఫలితమే పామి డిలో దత్త క్షేత్రం ఏర్పాటు అయ్యిందన్నారు. దత్తుడికి పరీక్షలు పెట్టడం ఇష్టం.. ఆ పరీక్షల్లో భక్తులను గెలిపించడం ఎంతో ఇష్టమన్నారు. అదే దత్తతత్వమన్నారు. ఎక్కడా లేని విధంగా పామిడి దత్త క్షేత్రంలో నవగ్రహాలు సతీసమేత వాహన రూపంలో ప్రతిష్ఠించడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ నవగ్రహాలతో గ్రహ బాధలు, గ్రహ దోషాలు ఉండవన్నారు. ప్రతి భక్తుడు





ధార్మికతను, ఆధ్యాత్మికతను పెంపొందించుకోవా లన్నారు. భగవద్గీత పఠనం అలవరచుకోవాలన్నారు. ఆలయా లలో భక్తులు తరచుగా అన్నదానం చేయడం ఎంతో శుభప్రదమన్నారు. భక్తులు భుజించే ప్రతి ముద్ద భగవంతునికి చేరుతుందన్నారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ఆలయాల సందర్శన అలవరచుకుంటే మానసిక ఉల్లాసం, ప్రశాంతత, భగవంతుని ఆశీర్వాదంతో జీవింతంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చున న్నారు. అనంతరం షెడ్డు నిర్మాణంకు విరాళాలు అందించిన భక్తులను సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహకులు శ్రీధర్, ఎంహెచ్ లక్ష్మి నారాయణరెడ్డి, శ్రీరాములు, నారాయణస్వామి, తిరుపాలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## ఖాద్రీశుడి దర్శనానికి తరలివచ్చిన భక్తులు



కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీమతి ఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి దర్శనం కోసం భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకోవడం జరిగింది. స్వామివారి బ్రహ్మోత్సవాలు మరో నెల రోజులు ఉండడంతో భక్తులు తాకిడి రోజురోజుకు పెరుగుతోంది. కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ ఆవరణం భక్తులతో క్రిక్కిరిసింది. మహిళలు స్వామివారి ధ్వజస్తంభం వద్ద ప్రమిదలు వెలిగించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. స్వామివారి కాపులు, ఇలవేల్పులు కళ్యాణ కట్ట వద్ద తలనీలాలు సమర్పించారు. తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. భక్తులకు నిత్యఅన్నదాన సత్రం భోజన సౌకర్యం కల్పించడం జరిగింది.

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి శనివారం పలు వివాహాలు కు హాజరయ్యారు. రూరల్ పరిధిలోని బొజ్జయ్య కళ్యాణ మండపం లోని వివాహానికి, యాడికి పట్టణంలోని జామియా మసీద్ కల్యాణ మండపంలో వివాహానికి హాజరయ్యారు. అనంతరం వధూవరులను ఆశీర్వదించారు.





## ఢిల్లీలో బిజెపి విజయంపై అనంతలో సంబరాలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దేశ రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ ( బిజెపి) చారిత్రాత్మకమైన ఎన్నికల విజయంపై శనివారం నగరంలోని స్థానిక టవర్ క్లాక్ వద్ద బిజెపి పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు చేశారు. ముఖ్యఅతిథిలుగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , మాజీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు చిరంజీవి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వం పై నమ్మకంతో అభివృద్ధిని ఆశిస్తూ స్కాముల నుండి విముక్తి కోరుతూ ఢిల్లీ ప్రజలు భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి అద్భుతమైన విజయాన్ని అందించడం శుభ పరిమాణం అన్నారు.తమ తలరాతలు మార్చేలా స్పష్టమైన తీర్పునిచ్చిన ఢిల్లీ ఓటర్లకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఢిల్లీ ప్రజలను మోసం చేస్తూ గత పది సంవత్సరాలుగా పరిపాలించిన తీరును నిరసిస్తూ ప్రజలు భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టి కేజ్రి వాల్ కు సరైన బుద్ధి చెప్పారన్నారు.కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్లో వారు మాట్లాడుతూ అనేక అసత్యపు మాటలు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించాలని ప్రయత్నం చేశారని ఈరోజు ఢిల్లీ ప్రజలు దేశాన్ని నుంచి కాంగ్రెస్ పార్టీని వారి కూటమిని తప్పించడానికి సరైన నిర్ణయం తీసుకున్నారని, నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ అభివృద్ధి ధ్యేయంగా నడుస్తున్న మోడీ పైన నమ్మకంతో దేశవ్యాప్తంగా బిజెపి ఆదరిస్తున్న ప్రజలకు పాదాభివందనాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ రత్నమయ్య ,కడప జిల్లా ఇన్చార్జ్ వెంకటేశ్వర్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు గీతామాధురి, వీరాంజనేయులు, నాగేంద్ర, మండల అధ్యక్షులు చిత్రాల రాజేష్, లక్ష్మణ్, చంద్ర మోహన్,చిరంజీవి, పవన్ దర్శన్, అంజిబాబు,సాకే శివశంకర్, వెంకటేష్, వివేక్, గంగా రాజేష్, మనోహర్, మల్లీశ్వరి, అనంతకుమారి, నాగరాజు, చక్రధర్,రవి తదతరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కీచక పర్వం

### – కూతురు వయస్సు ఉన్న విద్యార్థినితో సిబ్బంది వెక్కిలి చేష్టలు

### – గుట్టు చప్పుడు కాకుండా వ్యవహారాన్ని చక్కబెట్టిన ఓ ఉన్నతాధికారిణి

### – భారీ మొత్తంలో డబ్బులు చేతులు మారాయని ఆరోపణలు..

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం వేల సంఖ్యలో రోగులు వారి సహాయకులు వైద్యం కోసం వస్తుంటారు. కానీ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కేంద్రంలో దౌర్భాగ్యమైన ఘటన చోటు చేసుకుంది. కూతురి స్థాయి వయస్సు ఉన్న అనస్తీసియా చదువుతున్న విద్యార్థినిపై ఆసుపత్రి సిబ్బంది ఒకరు వెక్కిలి చేష్టలతో ఆమెను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ అంశానికి సంబంధించి గుట్టుచప్పుడు కాకుండా ఓ ఉన్నతాధికారిని సదరు సిబ్బందిని వెనకేసుకొచ్చి ఏమీ జరగనట్లు తానే మీ ఎరగనట్లు అతనిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నుంచి పదోన్నతి పై పంపినట్లు సూపర్ స్పెషాలిటీకి గుట్టు చప్పడు కాకుండా మార్పు చేసి చేతులు




దులుపుకున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మహిళల కోసం ఉద్యోగుల కోసం వైద్యుల కోసం రోగుల కోసం ఎంతో చేస్తున్నామని ప్రగల్భాలు పలికే దౌర్భాగ్యమైన ఉన్నతాధికారులు ఉన్న నేపథ్యంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకుంటే కనీసం సదరు సిబ్బందిపై చర్యలు తీసుకోకుండా ఇలా ఇష్టానుసా రంగా వ్యవహరించిన తీరు పట్ల తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇలాంటి ఘటనలు తరచూ చోటు చేసుకుంటు న్నాయని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి.

ఈ అంశంలో ఉన్నతాధికారిని పెద్ద మొత్తంలో డబ్బులు లాగేసుకుని వ్యవహారాన్ని ఎలాంటి గుట్టుచప్పుడు కాకుండా అత్యంత చాకచక్యంగా వ్యవహరించి సదరు సిబ్బందిని సూపర్ స్పెషాలిటీకి మార్చినట్లు తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ అంశానికి సంబంధించి సిబ్బందికి సంబంధించిన ఇతర సిబ్బంది పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నారు. ఆసుపత్రి వ్యవహారంలో రోజురోజు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్న ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తీవ్రంగా విమర్శిస్తున్నారు.

## పాంచ జన్య పాఠశాలలో

# మంట లేని వంటల పోటీలు






**హిందూపురం మేజర్ న్యూస్:–** పట్టణంలోని పాంచ జన్య పాఠశాలలో శనివారం మంట లేని వంటల పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీలను హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి.ఈ.రమేష్ సతీసమేతంగా విచ్చేసి పోటీలను ప్రారంభించినారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలు గా లేపాక్షి తాసిల్దార్ సౌజన్య లక్ష్మి,హిందూపురం రోటరీ క్లబ్ ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ విద్య , డా. మీనాక్షి ప్రసాద్, డా. శ్రీ వాణి విచ్చేసి తినుబండారాలను పరిశీలించి విజేతలను ఎంపిక చేయడం జరిగింది. పాఠశాల అధ్యక్షులు పి.ఎస్. శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాల, సమాజంతో ఎల్లప్పుడూ ముడిపడి ఉంటుంది అనడానికి నిదర్శనంగా పాఠశాలలో తల్లిదండ్రులకు ఈ వంటల పోటీలు ఏర్పాటు చేయడమైనది. నేటి సమాజంలో కల్తీ అనే పదం విస్తరించింపోయింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మనకు సహజ సిద్ధంగా లభించే వస్తువులతో రుచికరమైన, ఆరోగ్యకరమైన తినుబండారాలను తయారుచేసి పిల్లల ఆరోగ్యానికి బాటలు వేయాలన్నదే అని తెలియజేశారు. విజేతలకు హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేసినారు. ప్రథమ స్థాయిలో ఆర్. మేఘన, ద్వితీయ స్థాయిలో రిజ్వాన, లిఖిత, మూడవ స్థాయిలో నజ్మా, సీమ , అలియా భాను బహుమతులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డీ.ఎస్. నందకుమార్ , హెచ్ఎం గాయత్రి , ఏవో భాస్కర్ , సూపరిండెంట్ విజయేంద్ర, ఏ హెచ్ ఎం లు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రాజాక్ ఇతర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## వివాదంలో ఉన్న భూమిలో చెట్లు నాటిన వైసిపి నాయకుడు

**-దౌర్జన్యంగా చెట్లు నాటారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు**



బీడు భూమి ఇదే



రాత్రికి రాత్రే భూమిలో చెట్లు నాటిన వైనం

చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్, చెన్నై కొత్తపల్లి మండలం ,పులేటిపల్లి గ్రామానికి చెందిన వెంకటాచలపతి, సుబ్రహ్మణ్యం లకు 610-1 సర్వేనెంబర్ లో, 4.22 ఎకరాలు 610-2 సర్వే నెంబర్ లో 4.82 ఎకరాలు మొత్తంగా 9 ఎకరాల పైకి పులేటిపల్లి గ్రామానికి చెందిన ముత్తరాశి అంజనేయులు అనే వ్యక్తి సుబ్రహ్మణ్యం భాగంలో కల 2.41 ఎకరాలు కొనుగోలు చేసి, వారి కుటుంబ సభ్యులపై ఉన్న తొమ్మిది ఎకరాలను కబ్జా చేశారని. బాధితులు సుధాకర్ మరియు మురళి లు వాపోయారు. ఇదంతా ఒక ఎత్తు అయితే. ఫిబ్రవరి 5వ తారీఖున రాత్రికి రాత్రే ఆ పొలంలో మామిడి మొక్కలను జెసిబి సాయంతో ఆంజనేయులు మరియు ఆయన ముగ్గురి కుమారులు దౌర్జన్యంగా మొక్కలు పెట్టారని బాధితులు పేర్కొంటున్నారు. ఆర్డీవో ఉత్తర్వులు సైతం బేఖాతరు చేస్తూ రాత్రిపూట చెట్లు నాటడం ఏంటని బాధిత భూ యజమానులు సుధాకర్ మరియు మురళి మీడియా ఎదుట కంటతడి పెట్టుకున్నారు. ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని చెన్నేకొత్తపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణకు సైతం బాధితులు ఫిర్యాదు చేశారు.

## ఘనంగా బీసీ హాస్టల్ లో సరస్వతీ పూజ



**అగలి మేజర్ న్యూస్:** స్థానిక బీసీ బాలుర హాస్టల్లో శనివారం 10వ తరగతికి చెందిన విద్యార్థులు సరస్వతీ దేవికి పూజలు చేసి మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యేలా దీవించాలని కోరుకుంటూ ఘనంగా సరస్వతీ పూజలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఏడాది కాలంగా కష్టపడి చదువుకున్నామని పబ్లిక్ పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యేలా సరస్వతి దేవి దీవించాలని మొక్కు కున్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకోకుండా బాగా ఇష్టపడి చదువుకొని మంచిర్యాంకుతో పాస్ కావాలని సరస్వతి దేవి కృపా కటాక్షాలు అందరికీ దేవి ఆశీస్సులు ఉండాలని హాస్టల్ వార్డెన్ సికిందర్ భాష పూజలు చేశారు. అనంతరం సరస్వతి పూజ సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు తీపి వంటకాలు వడ్డించడంతో విద్యార్థులు సంతోషంగా భుజించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డన్ సికిందర్ భాష, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి విజయంతో నాయకుల సంబరాలు

**పుట్లూరు,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఢిల్లీ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించడంతో శింగనమల నియోజకవర్గంలో బిజేపి నాయకులు సంబరాలు నిర్వహించుకున్నారు.బిజేపి అత్యధిక స్థానాలు గెలవడం, 27 ఏండ్ల అనంతరం భారతీయ జనతా పార్టీ 47 అసెంబ్లీ స్థానాలతో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుండటం సంతోషకరమని తెలియజేశారు. నరేంద్ర మోడీ నాయకత్వం వలనే ఘన విజయం సాధ్యమైందని తెలియజేశారు.బిజేపి పార్టీ ఢిల్లీలో అద్భుత విజయాన్ని సాధించడం వలన స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి, పుట్లూరు మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు, మండల ఉపాధ్యక్షుడు తిరునగరి ఆంజనేయస్వామి, గోపాల చారి,రమేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఢిల్లీలో బిజెపి ఘన విజయం

**-ధర్మవరంలో బిజెపి నాయకులు సంబరాలు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంలోని పీఆర్టీ సర్కిల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు సంతోషం వ్యక్తం చేసి సంబరాలు చేసుకున్నారు. ఢిల్లీలో బీజేపీ ఘన విజయం సాధించడంతో, స్థానిక బీజేపీ నేతలు మరియు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సంతోషంగా స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, “ఢిల్లీలో 27 సంవత్సరాల తర్వాత బీజేపీ విజయం సాధించింది. ఇది ప్రజల ఆశీర్వాదంతో సాధ్యమైంది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో, నేడు ఢిల్లీలో కాషాయ జెండా ఎగురవేశాం. కాలుష్యంతో నిండిపోయిన ఢిల్లీ యొక్క మహా నగరానికి ఈరోజు కాలుష్యం నుండి విముక్తి కలిగేలాగా ఢిల్లీ ప్రజలు ఇచ్చినటువంటి తీర్పుని భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తోందన్నారు. ఈ విజయం, ప్రతి ఒక్క భారతీయుడికీ గర్వించదగిన విషయంగా నిలిచింది” అని తెలిపారు.ఈ విజయం భారతదేశంలో రాజకీయ దృక్పథాన్ని మరింత పటిష్టం చేసి, దేశ ప్రజల సంక్షేమం కోసం బీజేపీ నిరంతరంగా పనిచేస్తుందని హరీష్ బాబు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు సాకే చంద్ర, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, శ్యామ్ రావు, ఎర్రజోడు లోకేష్, జింక రామాంజనేయులు, సాకే ఓబులేసు, కృష్ణాపురం జమీర్, బోయ పెద్ద లింగమయ్య, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఆర్డీఓ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలోకలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశాల మేరకు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆర్డీఓ మహేశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ధర్మవరం రెవిన్యూ డివిజన్ పరిదిలోని అదికారులందరూ పాల్గొనాలన్నారు. ప్రజలు కూడా వారివారి సమస్యలను ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో తెలియజేయాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సోమందేపల్లిలో బిజెపి సంబరాలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో దేశ రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ 27 సంవత్సరాల తర్వాత అఖండ విజయం సాధించిన సందర్భంగా సోమందేపల్లి మండల అధ్యక్షుడు బాలంపల్లి మంజునాథ్, ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కూటమి నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకోవడం పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకోవడం జరిగింది. దేశంలో ప్రతి రాష్ట్రంలో కూడా రాబోయే రోజుల్లో బిజెపికి ప్రజలు కట్టడానికి సిద్ధంగా ఉన్నారని దేశ భవిష్యత్తు బాగుండాలంటే బిజెపితోనే సాధ్యమవుతుందని ఆశ భవాని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కలిగేరి సోమశేఖర్, నిమ్మకాయల ప్రసాదు, కే అంజనప్ప, పూజారి అంజనప్ప, లక్ష్మీనారాయణ, దాసరి శ్రీనివాసులు, యువ మోర్చా అధ్యక్షుడు బాలాజీ, పూజారి గిరి, పూజారి హరి, దాసరి లోకేష్, పూజారి సురేష్, రాజు, ఆదినారాయణ, జక్కాఅంజనేయులు, టీడీపీ నాయకులు మనోజ్ ఆంజనేయులు, ఆచారి, కిష్టప్ప, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.



## నల్లచెరువు మేజర్ పంచాయతీ సర్పంచ్‌ను సన్మానించిన జై భీమ్ అసోసియేషన్

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి డిపో ఏపీఎస్ ఆర్టీసీ జై భీమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నల్లచెరువు మేజర్ పంచాయతీ సర్పంచ్ పంచరత్నమ్మ, భర్త ఉత్తన్న (ఏడిసి ఏపిఎస్ఆర్టిసి) లను ఘనంగా సన్మానించారు. రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ సర్పంచ్ గా ఎన్నిక జాతీయ స్థాయిలో అవార్డును అందుకోవడం జరిగింది. ఉత్తమ సర్పంచులు సన్మానించినట్లు జై భీమ్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ టి పెద్దన్న ,ఏఎంఎఫ్ నాగప్ప, సుబ్బయ్య, జి వై పి రావు, నబి రసూల్, ఓబులేసు, రీజనల్ నాయకులు ఆర్ . జి.నాయక్, కదిరి డిపో గ్యారేజ్ సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది తోపాటు జై భీమ్ అసోసియేషన్ నాయకులు, గంగాద్రి గంగరాజు, ఎన్. స్వామి, లక్ష్మి నర్సు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సుల కండిషన్‌పై దృష్టి సారించండి

### – ఎంవీఐను కోరిన ఎస్ఎఫ్ఐ నాయకులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలోని బస్సుల యొక్క కండిషన్ లపై కాస్త శ్రద్ధ చూపి , విద్యార్థుల ప్రాణాలకు భరోసా ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వంశీకృష్ణ ఎంవీఐ అధికారులను కోరారు. స్థానిక సీపీఎం కార్యాలయం లో ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి ఆయన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్.వంశీకృష్ణ మాట్లాడుతూ, రాయదుర్గం పట్టణంలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు కండిషన్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని ఆరోపించారు. తరచూ విద్యార్థులను తరలించే బస్సులు కండిషన్ లో లేకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా అనేక ప్రవేటు పాఠశాలల యాజమాన్యాలు అనుభవం లేని డ్రైవర్లతో బస్సులు నడుపుకుంటున్నారని దీనివల్ల ఏదైనా ప్రమాదం జరిగితే విద్యార్థులు ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. కావున ఎంవీఐ (మోటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్ ) స్పందించి పట్టణంలో ఉన్న. ప్రైవేట్ పాఠశాలలు ఉపయోగిస్తున్న బస్సుల యొక్క కండిషన్లను పరిశీలించాలని, అదేవిధంగా నడుపుతున్న డ్రైవర్లు అనుభవజ్ఞుల కాదా అనే అంశాన్ని పరిశీలించాలని, అదేవిధంగా ప్రభుత్వ విద్య విధానాలను అనుసరించని ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భరత్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చౌక ధాన్యపు డిపోలో బియ్యం తూకాలు సక్రమంగా వేయాలి : సిపిఐ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని సిపిఐ కాలనీ నందు స్టోర్ డీలర్ ప్రజలకు తక్కువ తూకాలు వేస్తున్నారని ప్రశ్నించిన మహిళలు వెంటనే సిఎస్డిటి దృష్టికి తీసుకుపోయి ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. వెంటనే సిఎస్డిటి ఘటన స్థలానికి చేరుకుని ఇలాగే నిర్వహిస్తే సీజ్ చేస్తామని షాప్ దారులకు హెచ్చరించారు. ఇలాగే ఎక్కువ స్టోర్లో జరుగుతున్నదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పౌరసరఫరాల శాఖ మంత్రి వెంటనే ఇలాంటి వాటిపైన చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు కోరారు. ఇలాగే నిర్వహిస్తే తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా పంపిణీ ప్రజలకు జరగాలని ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ బియ్యం పక్కదారి పడుతున్నట్లు పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్న సందర్భంలో ఇలా తూకాలు తక్కువ వేయటం బాధితులకు తూకాలు తెలియకుండా వేయటం జరుగుతున్నదని ఇలాంటి వాటిపై ప్రభుత్వ అధికారులు కఠినంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు ఆసియా భాను, యాస్మిన్, అనూష, అస్మా శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ప్రజా వ్యతిరేక విధానాలు

### – ప్రజల కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గిపోయింది – సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్





కదిరి, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నందు ప్రజల అభివృద్ధికి కేటాయింపులు లేవని, ప్రజా వ్యతిరేక ప్రతిపాదనలను ప్రజలు తిరస్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 12 లక్షల వరకు ఇన్కమ్ టాక్స్ పెంచి తే ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని పేర్కొన్నారని, వాస్తవానికి నాలుగు శాతం మంది మాత్రమే ఇన్కమ్ టాక్స్ వర్తింపు ఉందని, 96 మందికి ఇది వర్తించ దని తెలిపారు. దేశంలో 11 సంవత్సరాలలో 37 లక్షల ఉద్యోగాలు గతంలో పోయాయని, బిఎస్ఎన్ఎల్, రైల్వే, ఇన్సూరెన్స్ లలో ఉద్యోగులు తగ్గిపో యారని, దీంతో కోటి ఉద్యోగాలు ఖాళీ ఏర్పడినట్టు పేర్కొ న్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చర్యలు బడ్జెట్లో కనిపించ లేదన్నారు. ఆహార ఉత్పత్తులు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, సామాజిక సంక్షేమంపై గత ఏడాది కంటే తక్కు వగా బడ్జెట్లో కేటాయించారని విమర్శించారు. ఉపాధి హామీకి అదనపు నిధులు కేటాయించాల్సిన ప్రాధాన్యతను కేంద్రం గడచిన పెట్టినట్లు విమర్శించారు. తద్వారా ప్రజలలో కొనుగోలు శక్తి గణనీయంగా తగ్గిపోయిందని తెలిపారు. బడ్జెట్ ప్రవేశ పెట్టడం ముందు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సర్వేను ప్రకటించిందని జిడిపి తగ్గుతుందని తగ్గిందని అందుకే కొనుగోలు శక్తి తగ్గినట్లు పేర్కొనడం జరిగిందన్నారు. దేశంలో కేవలం కార్పొరేట్ కంపెనీలకే బిజెపి ప్రభుత్వం దాసోహం అయిందని విమర్శించారు. దేశం లోని 100 జిల్లాల్లో కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయం చేసేలా అనుమతి ఇచ్చారని, ఆంధ్రప్రదేశ్ లో జిల్లాలో దీనిని అమలు చేస్తామని వార్తలు వస్తున్నాయని ఇదే జరిగితే రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ను వ్యతిరేకిస్తూ ప్రత్యామ్నాయాల ప్రతిపాదనలపై ప్రజలలోకి తీసుకెళ్లడానికి ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు ఆందోళనలు చేపట్టినట్లు ఆయన వివరించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జంగాలపల్లి పెద్దన్న, లక్ష్మీనారాయణ,, జి.ఎల్ నరసింహులు, పట్టణ కమిటీ నాయకులు ముస్తాక్, బాబ్జాన్, జగన్, రామ్మోహన్, రఫీ, ఉదయ్, అంజి, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నాకు తరలిరండి

### – ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా తాడేపల్లి బైపాస్ ఫీడర్ రోడ్డులోనీ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖా కమిషనర్ ఆఫీసు ముందు ధర్నాకు జిల్లా వ్యాప్తంగా కూలీలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉపాధి హామీలో 200 రోజులు పనిదినాలు కల్పించి, రోజు వేతనం రు.700 ఇవ్వాలి. మెటీరియల్ కాంపోనెంట్ను ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిమాండ్ చేశారు. వలసలు ఆపాలని, ఉన్న గ్రామాల్లోనే పనులు కల్పించాలని ఎన్నో ఏళ్లుగా పోరాడి ఉపాధి హామీ చట్టం సాధించి కూలీలకు అందుబాటులోకి వచ్చేలా ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ సంఘం ఉద్యమిస్తోందన్నారు. సరియైన ఉపాధి లేక వ్యవసాయ కూలీలువలస బాట పట్టారన్నారు. ఉపాధి కూలీల చేత చేయించాల్సిన పనులను కాంట్రాక్టర్లతో, యంత్రాలతో చేయిస్తూ, పేదల కడుపులు కొడుతున్నారు. ఉపాధి హామీ పనులకోసం అధికారుల చుట్టూ తిరిగినా పనులు కల్పించడం లేదన్నారు. చేసిన పనికి నెలలు తరబడి బిల్లులు చెల్లించడం లేదన్నారు. ఉపాధి కూలీలకు పనులు కల్పించకపోతే 'ఉపాధి భృతి'గా సంవత్సరంలో ప్రతికూలీకి రూ.12 వేలు ఇవ్వాలన్నారు. పని ప్రదేశాలలో టెంట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని, మజ్జిగ ప్యాకెట్లు తప్పనిసరిగా అందజేయాలన్నారు. పని ప్రదేశంలో ప్రమాదాల్లో మరణిస్తే 10 లక్షలు ఎక్స్గ్రేషియో ఇవ్వాలన్నారు.మండల స్థాయిలో వ్యవసాయ కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మల్లెల శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు పెరుగు సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న దుర్గం పోలీసులు

### – మానవత్వం ప్రదర్శించిన పోలీసులపై ప్రశంసలు



రాయదుర్గం,మేజర్ న్యూస్: పోలీసులంటేనే శిక్షించేవారని , కర్కశంగా వ్యవహరించేవారని అనుకునేవారికి రాయదుర్గం అర్బన్ పోలీసులు మాత్రం ...అది ముమ్మాటికి అబద్ధం , శాంతి భద్రతల పరిరక్షణ లో మాత్రం కఠినంగా వ్యవహరించి ఉండవచ్చు గాని...మేము ప్రజల సేవకై నియమింపబడినవారమని , మాకు మానవత్వం ఉందని చాటుకున్నారు. ఆపద,కష్టం వస్తే ఆదుకునే మంచి మనసున్న పోలీసులు కుడా ఉన్నారని రాయదుర్గం అర్బన్ పోలీసులు నిరూపించారు. గత నెల జనవరి 31 వ తేదీన గుర్తు తెలియని వ్యక్తిని అనారోగ్యంతో బాధ పడుతూ...తన పేరు , ఊరు కూడా చెప్పలేని స్థితిలో ఉన్న ఓ వృద్ధుడిని అర్బన్ సీఐ జయానాయక్ తన సిబ్బందితో కలిసి ప్రభుత్వాసుపత్రిలో అడ్మిట్ చేసారు. ఇతడు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు చికిత్సలు అందించాలని డాక్టర్లకు తెలిపారు. అనంతరం ఆ వ్యక్తి గురించి సోషల్ మీడియా ద్వారా ప్రాచుర్యం చేసారు. అయితే ఆ వ్యక్తి గురువారం రాత్రి మృతి చెందాడు. అతడి బందువులు శుక్రవారం ప్రభుత్వ హాస్పిటల్ కు చేరుకుని ఆ వ్యక్తి పేరు వీరప్ప అని అనారోగ్యం సరిగా లేక ఉన్నట్టుండి కనిపించ లేదని అతన భార్య తెలిపారు. అతను అనారోగ్య కారణాల వల్ల చనిపోగా తమ ఊరు అయిన బళ్లారి కి తీసుకెళ్లే స్థోమత తమకు లేదని మృతుని భార్య ఆవేదన చెందింది. దీంతో సీఐ జయా నాయక్ తక్షణమే హాస్పిటల్ సిబ్బందితో మాట్లాడి ప్రైవేటు అంబులెన్సు ఏర్పాటు చేయడంతో పాటు, అంతిమ సంస్కారాలకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేసి , ధాతృత్వం చాటుకున్నారు. అక్కడే ఉన్న రోగులు, ప్రజలు పోలీసుల నిర్ణయం పై హర్షం వ్యక్తం చేశారు. మనుషుల్లో దేవుళ్ళు ఉంటారని అంటారు , పోలీసుల్లో కూడా మానవత్వం ఉన్న పోలీసులు ఉంటారని చర్చించుకున్నారు. హ్యాట్సాఫ్ పోలీస్ అంటూ కితాబిచ్చారు.



## సాయినాథుని ఆలయంలో భక్తులకు అన్నదానం

మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణం లో ప్రసిద్ధి చెందిన సాయి నాథుని ఆలయం లో శనివారం విలేకరి పవన్ కుమార్ తనయుడు హేమేంద్ర జన్మదిన సందర్భంగా సాయి నాథునికి వారు ఆలయ అర్చకులతో తొలుతగా అభిషేకం చేయించి అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడకు వచ్చిన భక్తులకు వారు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. హెమెంద్ర ఇలాంటి పుట్టినరోజులు మరి ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అక్కడకు వచ్చిన భక్తులు హేమేంద్ర కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆశీర్వధించారు. ఈ కార్యక్రమం లో విలేకరి పవన్ కుటుంబ సభ్యులు, ఆలయ అర్చకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పీఠం కైవశంపై బీజేపీ శ్రేణుల్లో సంబరాలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ విజయం దుందుభి మోగించడంతో పార్టీ జిల్లా కార్యదర్శి నాని(వెంకటేశ్వర్ నాయుడు) ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు శనివారం విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలో ని వినాయక కూడలి,లక్ష్మి బజార్ లో బాణ సంచా పేల్చి,స్వీట్లు పంచి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నాని మాట్లాడుతూ 70 స్థానాలున్న ఢిల్లీలో 48 స్థానాల్లో గెలుపొంది 27 ఏళ్ల తరువాత ఢిల్లీ పీఠం కైవశం చేసుకోవడం హర్షణీయం అన్నారు. భారతీయ జనతా పార్టీ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో విస్తరిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికల్లో దేశంలోనీ ప్రతి రాష్ట్రంలోనూ బీజెపి గెలుపు ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రజలందరూ ముక్తకంఠంతో ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీ నే ఆదరిస్తున్నారన్నారు. దేశం లో అభివృద్ధి జరగాలన్న, దేశానికి న్యాయం జరగాలన్నా కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నట్లు తెలిపారు.

## రాయలసీమలో హైకోర్టు రాకపోవడం చంద్రబాబు తప్పిదమే



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర విభజన అనంతరం ఏపీ రాజధాని అమరావతి గా ప్రకటించిన చంద్రబాబు ప్రభుత్వం, రాష్ట్ర హైకోర్టును కర్నూలులో ప్రతిపాదన చేసి ఉంటే భవిష్యత్తు లో హైకోర్టు సమస్య ఉండేది కాదని వైఎస్ఆర్సిపి గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హబీబుల్లా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజధాని, హైకోర్టు ఒకే చోట ఉండాలని ఆనాడు బాబు తీసుకొన్న నిర్ణయం రాయలసీమ ప్రజలకు శాపంగా మారిందన్నారు. రాష్ట్రం ఇప్పటికి రెండు సార్లు విడిపోయినా విభజన ఫలాలు వెనుకబడిన రాయలసీమకు దక్కలేదన్నారు. మద్రాసు నుండి ఆంధ్ర రాష్ట్ర సిద్ధికి కలిసిపనిచేయడానికి ఆనాడు “శ్రీబాగ్ ఒడంబడిక” ను చేసుకొన్నారని, ఒడంబడిక ప్రకారం విభజన ఫలాలు వెనుకబడిన రాయలసీమ కు ఏనాడు దక్కలేదన్నారు. ఆనాటి నుండి రాయలసీమకు అన్యాయం జరుగుతునే ఉందని,జగన్మోహన్ రెడ్డి న్యాయ రాజధానిగా కర్నూలు ను ప్రకటించి అక్కడ హైకోర్టు ఏర్పాటుకు చేసిన తీర్మానమునకు వ్యతిరేకంగా కొందరు హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి కర్నూలుకు హైకోర్టు రాకుండా అడ్డుకున్నారని తెలిపారు. భవిష్యత్తు లో హైకోర్టు విషయమై ప్రాంతీయ విభేదాలు రాకుండా వెనుకబడిన రాయలసీమ వాసులకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, 2024 ఎన్నికల్లో హైకోర్టు విషయమై చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అములు చేయాలని డిమాండు చేశారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటిదిన్నె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ఉదయం నుంచి ఆలయ శుద్ధి, ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు అర్చనలు లతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధూప, దీప నైవేద్యం సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తాదులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని మొక్కు బడులు చెల్లించి, తీర్థప్రసాదాలు అందుకున్నారు. భక్తాదులకు ఆలయ ఈవో రవీంద్ర ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలు ఆలయ అభివృద్ధికి అన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేశారు.

## ఆదర్శ పాఠశాలల పేరుతో వేలాది పాఠశాలల రద్దు నిర్ణయంపై ఉద్యమిస్తాం..

### – ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, సిరాజుద్దీన్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆదర్శ పాఠశాలల పేరుతో వేలాది పాఠశాలల రద్దు నిర్ణయంపై ఉద్యమిస్తామని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సిరాజుద్దీన్ హెచ్చరించారు. ఏపీటీఫ్ అనంతపురం జిల్లాశాఖ సమావేశం జిల్లా శాఖ అధ్యక్షుడు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నరసింహులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ... నూతన ఆదర్శ పాఠశాలల విధానం పేరుతో రాష్ట్రంలోని వేలాది ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలను రద్దు చేయడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్న నిర్ణయాన్ని ఏపీటీఎఫ్ అనంతపురం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ప్రస్తుత పాఠశాల విద్య విధానాల కంటే మెరుగైన విద్యా విధానాన్ని అందిస్తామని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం వేలాది ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల మూసివేతకు తెరలేపుతోందని దీని ద్వారా రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల విద్యార్థులు విద్యాహక్కు చట్టం మేరకు పొందాల్సిన విద్యను పొందలేక డ్రాప్ అవుట్ అయ్యే పెను ప్రమాదాన్ని చవిచూడబోతున్నారని, రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారుల మౌఖిక ఆదేశాల మేరకు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు మండల శాఖ విద్యాశాఖ అధికారులు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల మీద ఒత్తిడి పెంచి జీవనోపాధి నిమిత్తం పక్క రాష్ట్రాలకు వెళ్లిన విద్యార్థులపేర్లు తొలగించడం హేతుబద్దీకరణ పేరుతో ఆదర్శ పాఠశాలల పేరుతో వేలాది పాఠశాలలను మూసివేసే ప్రణాళికలు రచించి ఆచరణకు సిద్ధం చేయడం లో భాగంగా ఏస్ఏమ్సి సమావేశాలు ఏర్పాటు చేసి తల్లిదండ్రులను పాఠశాల లోని 3,4 5 తరగతులను మనకు దూరప్రాంతంలో వెళ్లునట్లు ఆంగీరింప చేసేలా చేయడం అమానుషం అన్నారు. అయితే వాస్తవ పరిస్థితులు గమనంలోకి తీసుకోకుండా ప్రస్తుత ప్రభుత్వం విలీనం రద్దు పేరుతో ప్రత్యామ్నాయంగా సూచిస్తున్న పంచాయతీ కేంద్రం విధానంలో




ఏకంగా పాఠశాలలే రద్దు కావడం తథ్యం అని ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ – అనంతపురం జిల్లా శాఖ ఆవేదన వ్యక్తం చేసింది. క్రమంగా సంఖ్యాబలం లేవని సమీప భవిష్యత్తులో రద్దు కావడం ఖాయం. ఈవిధంగా ఆర్థిక భారం అంటూ పాఠశాలలు పూర్వ విధానంలో కొనసాగించడం మాని పాఠశాలలు రద్దు, పోస్టులు రద్దుకు దారితీసేలా ప్రత్యామ్నాయ విధానం రూపొందుతోందని మండిపడ్డారు. కావున ప్రభుత్వం స్పందించి తక్షణమే ఆదర్శ పాఠశాలల స్థానంలో యథావిధిగా 117 జీవో కన్నా ముందున్న విద్యా విధానాన్ని అమలుపరుస్తూ ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలను రద్దు పరచకుండా కొనసాగించాలని లేనియెడల ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ దశలవారి ఉద్యమాన్ని చేపడుతుందని హెచ్చరించారు. సమస్యలను పరిష్కరించుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ – అనంతపురం జిల్లా శాఖ డిమాండ్ చేస్తోందన్నారు. సమావేశంలో రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నర్సింహులు ఏ పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ , జిల్లా ప్రధన కార్యదర్శి ఏస్. సిరాజుద్దీన్ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్ నరేష్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప నాయకులు పుల్లయ్య, సీతారాం లక్ష్మీనారాయణ, హిమగిరి ప్రసాద్, హనుమంతు, ఎల్లప్ప, హరినాథ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పల్లె



కొత్తచెరువు మేజర్ న్యూస్ : కొత్త చెరువు మండలం మీర్జాపురం గ్రామానికి చెందిన రఘునాథ్ రెడ్డి కుమార్తె అంకిత వెడ్స్ వంశీదర్ రెడ్డి వివాహానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పుట్టపర్తి మండలం బీడుపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం జరిగిన వివాహానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వించి వారికి నూతన వస్త్రాలు అందజేశారు. వివాహానికి విచ్చేసిన నియోజకవర్గ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట టిడిపి నాయకులు ,కూటమి పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సమావేశానికి హాజరు కండి : ఎంపీడీవో

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఈనెల 11వ తేదీన మధ్యాహ్నం 2 గంటల కు రాబోయే వేసవి నీటి సమస్య, పారిశుద్ధ్యము, విష జ్వరాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగును కావున మండలంలోని అన్ని గ్రామ పంచా యతీ కార్యదర్శులు, ప్రభుత్వ వైద్యులు, ఏఎన్ఎంలు తప్పక హాజరు కావాలని ఎంపీడీవో పూల రెడ్డప్ప తెలిపారు.

## సబ్సిడీ గ్రూప్‌లోన్‌లకు దరఖాస్తు చేసుకోండి...

తనకల్లు, మేజర్ న్యూస్: మండలంలోని మేదర, శాలివాహన కులాలకు చెందిన బీసీ కార్పొరేషన్ గ్రూప్ లోన్ దరఖాస్తు చేసుకోవాలని అందులకు 3 నుండి 5 మంది సభ్యులు గ్రూప్ గా ఏర్పడి ఏపీ ఓబి ఎంఎంఎస్ వెబ్ సైట్ ద్వారా లోన్లకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీవో పూల రెడ్డప్ప తెలిపారు. మండలంలోని శాలివాహన, మేదర కులస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

## కేంద్ర బడ్జెట్ పై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి సమావేశాలు

### – సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు ప్రజల్లో చైతన్యం కల్పించడానికి గ్రామీణ , పట్టణ ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు సమావేశాలు నిర్వహిస్తామన్నట్లు అనంతపురం జిల్లా సిపిఐ కార్యదర్శి సి. జాఫర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ ప్రదాని నరేంద్ర మోడీ ప్రభుత్వం 11సంవత్సరాల పాటు అధికారంలో కొనసాగుతూ 8వ సారి బడ్జెటును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టారన్నారు. ఒకరకంగా మధ్యతరగతి ప్రజలకు ఊరట కల్గించే బడ్జెట్ అయినా పేదలకు, వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పనులకుగాని, ప్రైవేటీకరణ పూనుకుంటున్న వాటిపైన ఎక్కడా స్పష్టత లేనందున ఈ బడ్జెట్ ను సీపిఐ పూర్తిగా వ్యతిరేకిస్తోం దన్నారు. దేశంలో 8 కోట్ల మంది జాబ్ కార్డులు ఉన్నారని వారికి పనులు లేక ఇతర ప్రదేశాలకు పొట్ట చేత పట్టుకొని వలసలు పోయో వారిని ఆపి ఉపాధి చూపించి ఆదుకొనుటలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిన జాఫర్ విమర్శించారు. దేశములో పేదల సంఖ్య కనుగుణంగా నిధులను కేటాయించలేదను కేవలం 86 వేల కోట్లు కేటాయించడం దారుణమన్నారు. వామపక్ష పార్టీలు 8 సవరణలు చేశారన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కోసం దేశ వ్యాప్తంగా రైతు ఉద్యమం జరుగుతుందని అదేవిధంగా ప్రస్తుతం రెండో దశ దల్లేవాల్ అనే రైతు సంఘం నాయకుడు నిరాహార దీక్షకు 70 రోజులు పైబడి ధర్నా చేపట్టడం జరుగుతోందన్నారు. కేంద్రంలో వున్న బిజెపి ప్రభుత్వం పట్టించుకోకపోవడం ధారుణమన్నారు. 25 కోట్ల మంది దిగువ ఉన్నవారు అభివృద్ధి చెందారని నరేంద్ర మోడీ చెప్పడం సిగ్గు చేటన్నారు. 25 కోట్ల మంది అభివృద్ధి చెంది ఉంటే 80 కోట్ల మందికి ఉచిత బియ్యం ఎందుకు ఇవ్వడం జరుగుతోందో దీనికి సమాధానం ప్రదాని నరేంద్ర మోడీ చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. దీన్నిబట్టి చూస్తుంటే పేదల వ్యతిరేక బడ్జెట్ అని పేర్కొన్నారు. కేంద్రం అములు చేస్తున్న విధివిధానాలపై ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు ప్రజల్లో చైతన్యం తేవడానికి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు జాఫర్ తెలిపారు.






# సప్పగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

## తాగునీటి సమస్యను తీర్చండి.. సర్పంచులు, ఎంపీటీసీలు సూచన

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలి**

**తూతు మంత్రంగా సర్వసభ్య సమావేశం.. వచ్చామా.. పోయామా..**

**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలము నందు శనివారం ఎంపీడీవో కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశం జరిగినది. 15వ సాధారణ సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా సప్పగా కొనసాగిం చారు. మండల ఎంపీపీ నారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజా వైద్యం పల్లెల్లో పడక వేసిందని సమయమునకు వైద్య సిబ్బంది విధులకు హాజరు కాకుండా పోతున్నారని, నారాయణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ నారాయణరెడ్డి వాపోయారు. గత సర్వసభ్య సమావేశంలో హుషారుగా కనిపించిన ఎంపీపీ వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు కోఆప్షన్ సభ్యులు శనివారం సమావేశంలో చాలా స్తబ్దగా కనిపించారు. రెండవ శనివారం కావడంతో చాలామంది అధికారులు సభ్యులు సమావేశానికి గైర్హాజరయ్యారు. ముందుగా వైద్యాధికారి లక్ష్మీనారాయణ ప్రభుత్వ హాస్పిటల్ నందు అందిస్తున్న వైద్య చికిత్సలు గురించి ప్రజా ప్రతినిధులకు తెలియజేశారు. ఈ విషయంపై సర్పంచులు మాట్లాడుతూ వైద్య అధికారులు ఆస్పత్రి యందు డాక్టర్స్ సమయ పాలనకు విధులకు హాజరు కాకపోవడం, ఎప్పుడు వస్తారు ఎప్పుడు పోతారు ప్రజలకు అందుబాటులో లేకుండా పోతున్నారని, ప్రజలకు పాముకాటుకు విష పురుగుల కాటుకు గురైనప్పుడు ప్రైవేట్ హాస్పిటలకు రోగులు పోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని, వైద్యాధికారి దృష్టికి తీసుకువెళ్లారు. ఆరోగ్యశ్రీ పథకం కింద నిరుపేద కుటుంబాలకు గత ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్యాన్ని అందించేవారు అని, ఇప్పుడు ఉచిత ఆరోగ్యశ్రీ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని తెలిపారు. వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో రైతులకు విత్తనాలు సబ్సిడీ ఎరువులు, అందిస్తున్నామని తెలిపారు. అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతులకు ప్రభుత్వం తరపున పరిహారం అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కమ్మూరు సర్పంచ్ చిన్న రంగారెడ్డి మాట్లాడుతూ కమ్మూరు ఫీల్డ్ అసిస్టెంట్ పెద్దన్న, అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలియజేశారు. అలాగే దళిత కౌలు రైతు మిద్ది రామకృష్ణ, అప్పుల బాధతో గుండెపోటుతో చనిపోతే ఇంతవరకు ఆ కుటుం బాలను విచారించిన పాపాన పోలేదని అధికారుల దృష్టికి చిన్న రంగారెడ్డి సర్పంచ్ తీసుకెళ్లారు. మృతి చెందిన దళిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం, మండల అధికారులు ప్రజాప్రతినిధులు ఆదుకొని వారి కుటుంబాలకు న్యా యం చేయాలని కోరారు. పశువైద్య అధికారి శ్వేతా మాట్లాడుతూ పశు వైద్య శిబిరంలో పశువులకు మందులు, ఇంజక్షన్లు, పంపిణీ చేశామని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగదివ్య కువైస్ ఎంపీపీ దేవా తాగునీటి ఎద్దడి పై తగు సూచనలు తెలియజేశారు. త్వరలో వచ్చే వేసవి కాలం దగ్గర పడుతున్నదని, మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగ దివ్య మాట్లాడుతూ త్రాగునీటి సంబం ధించి రాష్ట్ర ప్రభుత్వం నుండి జిల్లా పరిషత్ నిధులు కూడేరు మండలానికి త్రాగునీటికి రూ.22లక్షల నిధులు కేటాయించినట్లు తెలియజేస్తూ కూడేరు గ్రామపంచాయతీ నాలుగు లక్షలు, కడదరకుంట గ్రామానికి రూ.5లక్షలు, కూడేరు సత్యసాయి కాలనీ పైపుల మరమ్మతులకు రూ.2లక్షలు, ఊదిరిపు కొండ పంచాయతీకు రూ.3లక్షలు, కలగళ్ల పంచాయతీకి మూడు లక్షలు, జల్లిపల్లి పంచాయతీకి పైప్ లైన్ కి రూ.5లక్షలు, జిల్లా పరిషత్ గ్రాండ్ నుండి కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కమ్మూరు గ్రామపం చాయతీ సర్పంచ్ రంగారెడ్డి మాట్లాడుతూ, కమ్మూరు గ్రామం నందు గత కొన్ని నెలలుగా సత్యసాయి త్రాగునీరు ప్రజలకు అందుబాటులో రావడం లేదని, అసలే ఎండల కాలం కమ్మూరు గ్రామం నందు త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉన్నదని, వెంటనే కమ్మూరు గ్రామానికి సత్యసాయి త్రాగునీరు ఎందుకు రావడం లేదు వెంటనే స్పందించి త్రాగునీటి ఎద్దడి నివారించాలని ఏఈని మండల అధికారులను ఎంపీపీ నారాయణరెడ్డిని కోరారు. అలాగే కూడేరు ఎంపీటీసీ తోపుదుర్తి వెంకటలక్ష్మి మాట్లాడుతూ, జాతీయ రహదారిపై కరెంటు ఆఫీస్ ఎదురుగా డ్రైనేజీ కాలువ నుండి మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తుందని, వాహనదారులకు ప్రజలకు రోడ్డుపై ప్రవహించే ఆ మురికి నీటి నుండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఆ మురికి నీరు రోడ్డుపైకి రాకుండా ప్రత్యామ్యం చూపాలని అధికారుల దృష్టికి ఎంపిటిసి వెంకటలక్ష్మి అమ్మ తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో మండలం ఎంపీపీ నారా యణరెడ్డి, జడ్పిటిసి అశ్విని హరీష్, వైస్ ఎంపీపీలు దేవా, సుబ్బమ్మ, కూడేరు ఎంపీడీవో కుల్లయ్య స్వామి, ఈఓఆర్డి రాధాకృష్ణ,మండల విద్యాధికారి మహమ్మద్ గౌస్, సిడిపిఓ శ్రీదేవి, హౌసింగ్ డిఇ అనుమప్ప, ఉపాధి హామీ ఏపీ ఓ తులసి ప్రసాద్, కూడేరు సర్పంచ్ లలితమ్మ, ఎంపీటీసీ తోపుదుర్తి వెంకటలక్ష్మి, ఇప్పేరు ఎంపిటిసి రమేష్, ఇప్పేరు సర్పంచ్ ఓబులేసు, ముద్దలాపురం సర్పంచ్ ధనంజయ, కొర్రకోడు సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, కో ఆప్షన్ నెంబర్ సర్దార్ వలి తదితర సర్పంచులు ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల నిర్వహణకు

# రూ.50లక్షల నిధులు మంజూరు

### నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ చూపిన రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్ కు ధన్యవాదములు

### తెదేపా జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం శంకర్ నాయక్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల నిర్వహణ కోసం కూటమి ప్రభుత్వం రూ.50లక్షలు మంజూరు చేయడం హర్షనీయమని, నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ చూపిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు తెదేపా జిల్లా గిరిజన విభాగం తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం శంకర్ నాయక్, మెగావత్ కాలు నాయక్ తెలిపారు. శనివారం పట్టణంలోని స్థానిక తెదేపా కార్యాలయంలో ఎం శంకర్ నాయక్ పార్టీ గిరిజన విభాగం నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఫిబ్రవరి 13, 14, 15వ తేదీలలో గుంతకల్ నియోజకవర్గం గుత్తి మండలం చెర్లోపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సేవాగడ్ వెలిసిన బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు జిల్లావ్యాప్తంగా బంజారాలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 2014 – 19 మధ్యకాలంలో అప్పటి తెదేపా ప్రభుత్వం జయంతి ఉత్సవాలకు ఏటా రూ.25లక్షలు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. గత వైకాపా ఐదేళ్ల పాలలో పైసా కూడా నిధులు ఇవ్వలేదని విమర్శించారు. గిరిజనుల పథకాల నిధులను దారి మళ్ళించారని, రాయితీ పథకాలు అందకుండా చేశారన్నారు . అప్పటి ముఖ్య మంత్రి వైయస్ జగన్ ఐదేళ్లలో దాదాపు రూ.35వేల కోట్లు నిధులు దారి మళ్ళించారని మండిపడ్డారు. అందుకు ప్రతిఫలంగా గిరిజనులు వైయస్ జగన్ ప్రభుత్వాన్ని ఇంటిదారి పట్టించారని ఎద్దేవా చేశారు . మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో ఉన్నప్పటికీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు రూ.50లక్షలు మంజూరు చేయడం గిరిజనుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న విధేయతకు నిదర్శనం అన్నారు. నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, నిధుల మంజూరులో ప్రత్యేక చొరవ తీసుకున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు జిల్లా బంజారాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమావత్ నారాయణస్వామి నాయక్, రమావత్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు గ్రామపంచాయతీ పరిధిలోని కడదరకుంట గ్రామానికి చెందిన వడ్డే జాన కినాథ్ కూతురు వివాహమునకు శనివారం ముఖ్యఅ తిథిగా హాజరు కావడం జరిగింది. పెండ్లి కుమార్తెను, పెండ్లి కుమారుడు నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారుపు శ్రీధర్ చౌదరి, ఆయనతో పాటు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గుండా శివయ్య, టీడీపీ మండల నాయకులు పుట్టానరేష్, ఇప్పేరు మాజీ డీలర్ శివ, వడ్డే తిమ్మప్ప, కూడేరు మాజీ సర్పంచ్ ఓబులపతి, వడ్డే నాగేంద్ర, పెద్దన్న, మంగళ రామాంజనే యులు, పాలు వీర, వీరితో పాటు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఆంధ్ర రాష్ట్రంలో ప్రభుత్వం జన, కుల గణన సర్వే చేపట్టాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డీ జగదీష్




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రంలో ప్రభుత్వము జన, కులగణన సర్వే చేపట్టాలని శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీశ్ హాజరై ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో జన కుల గణన సర్వే చేపట్టాలని దీనివలన ఎన్నో సంక్షేమ పథకాలు ఆయా వర్గాల ప్రజలకు అంతుతాయని, అంతేకాకుండా రాష్ట్రంలో కులవృత్తులు చేస్తున్న ప్రజల జనాభా ఎంత ఉంది, వారికి ఏ విధంగా ప్రభుత్వం ఆదుకోవాలి అనే విషయాలతో పాటు చట్టసభల్లోను, స్థానిక సంస్థల్లోనూ, మరియు నామినేటెడ్ పోస్టుల్లోనూ ఎంత శాతం ఆయా వర్గాలకు కేటాయించాలో ప్రభుత్వానికి మార్గ నిర్దేశం చేసేటందుకు ఈ జన కుల గణన సర్వే తోడ్పడుతుందని జగదీష్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కులగ నన సర్వే చేపడితే అక్కడ ఎస్సీల జనాభా 17.4%, ఎస్టీల జనాభా 10.4 శాతం ఉన్నట్లు, బీసీల జనాభా శాతం46.9 శాతం, ఓసీల జనాభా 15.79% ముస్లిం మైనార్టీలు 15.6% సర్వేలో తేలింది. దీని ప్రకారం ఇక్కడ మైనార్టీ బీసీలతో కలిపి బీసీలు 56.3% ఉన్నట్లు సర్వే గణాంకాలు తెలిపాయి. దీనికోసం గతంలో ఢిల్లీలో దేశవ్యాప్తంగా మండల కమిషన్ ఉద్యమం వచ్చింది. ఇటీవల బీసీ ఎంపీలంతా(తెలుగుదేశం ఎంపీలతో సహా) కలిసి పార్లమెంట్ వద్ద ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాలో చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించారు. కావున ఆంధ్ర రాష్ట్రంలో కూడా స్థానిక సంస్థల్లోనూ చట్టసభల్లోను బీసీలకు ,ఇతర అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు పెంచాలని జగదీష్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కూడా జన కులగనను సర్వేలు చేపట్టాలని సిపిఐ జాతీయ సమితి కూడా పిలుపునిచ్చింది. ఈ కులగణసర్వేను చేపట్టాలని సిపిఐ పార్టీగా మేము డిమాండ్ చేస్తున్నామన్నారు. బీసీ కులాల సంఘాలను, అదేవిధంగా మైనార్టీ సంఘాలు, ఎస్సీ, ఎస్టీ సంఘాలు కలుపుకొని ఈ నెల 12వ తారీఖున గుంతకల్లులో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. అంతేకాక వివిధ పార్టీలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులందరినీ కలుపుకొని ఆందోళన చేపట్టి ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచుతాం. అదేవిధంగా 11వ తేదీ విజయవాడలో జరిగే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశంలో కూడా ఈ అంశంపై చర్చిస్తామని జగదీష్ తెలిపారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి మహేష్, పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, మండల కార్యదర్శి సహాయ కార్యదర్శి రాముఠాయల్, రామాంజనేయులు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, ఏఐటిసి మండల ఉపాధ్యక్షుడు మల్లయ్య, ప్రజానాట్యమండలి కార్యదర్శి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## పోలార్ హెవెన్ ప్రాజెక్టులో అక్షర స్కూల్ విద్యార్థులు ప్రతిభ...

గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ సంస్థ నిర్వహించిన పోలార్ హావెన్ ప్రాజెక్టులో ప్రతిభను కనబరిచినట్లు ఏజీఎం రామకృష్ణా పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఏజీఎం రామకృష్ణ మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం ఎన్ఎస్ఎస్ సంస్థ నిర్వహించే లైవ్ ఇన్ హెల్తీ స్పేస్ కాంటెస్టో అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సమర్పించిన పోలార్ హెవెన్ ప్రాజెక్టులో తొమ్మిదో తరగతి విద్యార్థులు 9 మంది విద్యార్థులు అంతర్జాతీయ మూడో స్థానంలో ప్రతిభ కనబరచడం గర్వకారణమని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు పట్టుదలతో కృషితో ప్రయత్నిస్తే సాధించలేనిది ఏదీ లేదన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలను ఆరాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేష్ , కోఆర్డినేటర్స్ సాదక్ వలి, డీన్లు జుల్ఫతన, పోతులయ్య జగదీష్, ఏవో బాబు , ఉపాధ్యాయులు రామంజి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జాకీర్ హుస్సేన్ సేవలు చిరస్మరణీయం -ముస్లిం సంక్షేమ సంఘం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :భారత మాజీ రాష్ట్ర పతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయ మని ముస్లిం సంక్షేమ సంఘం నాయకులు కొనియాడారు. ముదిగుబ్బ మండల కేంద్రంలో శనివారం డాక్టర్ జాకీర్ హుస్సేన్ జయంతి వేడుకలు ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాకీర్ హుస్సేన్ స్వాతంత్ర్య సమరయోధునిగా, రాష్ట్రపతిగా, ఉప రాష్ట్రపతిగా, గవర్నర్ గా చేసిన సేవలను వారు స్మరించుకున్నారు. అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ స్థాపనలో జాకీర్ హుస్సేన్ కీలక పాత్ర పోషించారని, గొప్ప విద్యావేత్త అయిన ఆయన అలీఘర్ ముస్లిం యూనివర్సి టీతో పాటు జామియా మిలియా ఇస్లామియా కు వైస్ ఛాన్సలర్ గా కూడా పనిచేసి దేశ విద్యా రంగంలో ఎన్నో కీలక మార్పులు తీసుకు వచ్చారన్నారు. దేశ యువత ఆ మహానుభావుడి అడుగుజాడల్లో నడచి దేశానికి సేవలందిం చాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖలందర్, నాయకులు చింత పండు హైదర్ వలి, అమీర్ బాష , సరితాల షబ్బీర్, ఇర్ఫాన్, యాసీన్ , ముబారక్ , ఇమ్రూ, ముస్తాక్ , బాబ్జాన్ , పాల్గొ న్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికగా స్పందన

మడకశిర, మేజర్ న్యూస్ : సోమవారం పట్టణం లో జరిగే జిల్లా స్థాయి స్పందన కార్యక్రమం ను విజయవంతం చేయాలని నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సూచించారు . స్థానిక పట్టణం లోని శనివారం బాలాజీ నగర్ లో ఉన్న తెదేపా కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ,నియోజకవర్గం లోని ప్రజల సమస్య పరిష్కారానికి స్పందన కార్యక్రమం నిర్వహిస్తుమన్నారు. నియోజకవర్గం ప్రజలు ఈ అవకాశాన్ని సధ్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమం మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కోట్ల రంగే గౌడ, పుల్లయ్య, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు కౌన్సిలర్లు ఉమశంకర్, బలరాం, శ్రీనివాసులు, హనుమంతు, నాయకులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీ గడ్డపై కమలం పార్టీ విజయ దుందుభి

## - పుట్టపర్తిలో ఎన్డీఏ కూటమి నాయకుల సంబరాలు

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** భారతదేశ రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని విజయదుందుభి మ్రోగించిన సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. శనివారం పుట్టపర్తి పట్టణంలోని హనుమాన్ సర్కిల్ నందు బాణసంచా పేల్చి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ 27ఏళ్ల తర్వాత ఢిల్లీ కోటపై కమలం జెండా ఎగిరిన సందర్భంగా ఎన్డీఏ కూటమి నేతలకు, ఢిల్లీ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఎన్నికల ప్రచారంలో ఎంతో కృషిచేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీకు, ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు హరికృష్ణ గౌడ్, కొండమరాజు, రాజారెడ్డి, జ్యోతి ప్రసాద్, బాలగంగాధర్, సురేంద్ర బాబు, గంగిశెట్టీ ,సోకే రామాంజనేయులు,



నారాయణ, లక్ష్మీనారాయణ నాయక్, టిడిపి సీనియర్ నాయకులు బెస్త చలపతి, సామకోటి ఆది, బెకరి నాయుడు, జనసేన నాయకులు బొగ్గరం శ్రీనివాస్, మరియు ఎన్డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయంతో పురంలో సంబరాలు

హిందూపురం టౌన్ మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ 27 సంవత్సరాల తరువాత ఢిల్లీ ఎన్నికలలో విజయం సాధించిన సందర్భంగా హిందూపురం పట్టణ అధ్యక్షురాలు 11వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి అధ్యక్షతన అంబేద్కర్ సర్కిల్ నందు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్, సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు మేడుకుర్తి హరి మాట్లాడుతూ 10 సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న ఆప్ ఆద్మీ పార్టీ అవినీతిలో కూరుకుపోయి లిక్కర్ స్కామ్ లు చేసిన ఫలితంగా ప్రజలు వారి పార్టీ గుర్తు అయిన చీపురుతోనే ఢిల్లీ ప్రజలు ఊడ్చేశారు అని కేంద్రం లోనూ రాష్ట్రం లోను డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే భారతదేశ అభివృద్ధి సాధ్యం అని ఢిల్లీ ప్రజలు నమ్మి అఖండ విజయాన్ని అందించడం చాలా సంతోషం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ ఆకుల ఉమేష్, కూటమి నాయకులు భాస్కర్ (బాచి), శ్రీనివాసులు, శివ, నిమ్మకాయల రాము, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి, లేపాక్షి మండల అధ్యక్షులు నరసింహమూర్తి, సునీల్,



చిలమత్తూరు మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, శ్రీనివాసులు, బాబు ప్రసాద్, నాగభూషణం, లక్ష్మీనారయణ, ఆనందప్ప, ఉష, చంద్ర, పవన్, చిరు, ప్రవీణ్, ఈశ్వర్, ప్రభాకర్, వెంకట్, వెంకటరమణ, లక్ష్మి, హసీనా, స్వాతిరాజ్, నాగమణి, రాజమ్మ, శ్రీనివాసులు, నాగేష్, చౌడప్ప, కీర్తన్, సూరి, రామాంజనేయులు, రవి, రాఘవేంద్ర, రోహిత్, వినోద్, తేజ, మంజు, శివప్ప, గణేష్, నరేష్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడీపై ప్రజలకున్న నమ్మకమే ఢిల్లీ ఎన్నికల ఫలితాలు

### ఎంపీపీ ఆది నారాయణ యాదవ్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: దేశ సమగ్రత, సమగ్ర అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన మోడీ ఆధ్వర్యంలోనే సాధ్యమని గుర్తించి భావించిన ఢిల్లీ ప్రజలు తమ ఓటు ద్వారా తమ విశ్వాసాన్ని చాటుకున్నారని, వారి నమ్మ కానికి నిలువెత్తు సాక్ష్యం ఢిల్లీ ఎన్నికల ఫలితాలని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ పేర్కొన్నారు. గతంలో అధికారం పొందిన రాజకీయ పార్టీలు అభివృద్ధి మరచి కాల యాపన చేశారన్నారు. దేశ రాజధాని నీ సమగ్రంగా అభివృద్ధి చేయడంలో వారు వెనకబడ్డారన్నారు. మారుతున్న కాలా అనుగుణంగా దేశ రాజధాని లో ఆధునిక వసతులు, సౌకర్యాలు కల్పించడంలో గత ప్రభుత్వాలు విఫలం చెందాయని, ఢిల్లీ సమగ్ర అభివృద్ధి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బిజెపి తోనే సాధ్యమని భావించిన విజ్ఞులైన ఢిల్లీ వాసులు బిజెపి కి అఖండ విజయాన్ని అందించారన్నారు. దేశ రాజధాని అయిన ఢిల్లీలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన ప్రజలు అన్ని వర్గాల వారికి నివసిస్తూ ఉంటారని అటువంటి ప్రదేశంలో బిజెపికి అఖండ మెజార్టీ రావడం దేశంలోని



అన్ని రాష్ట్రాల ప్రజలు మోడీపై చూపుతున్న నమ్మకానికి గుర్తు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో భారీ ఎత్తున వేడుకలు నిర్వహించి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అంజన్ రెడ్డి, నయీమ్ అహ్మద్, అమీర్ భాష, గోపాల్ యాదవ్, రవీందర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, వెంకటరమణ, సూర్యనారాయణ, రాజా, తదితరులు పాల్గొన్నారు.